TJ99 NEWS అనుక్షణం జనం కోసం

www.telugujyothidaily.in
epaper.telugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక



విలేకరులు కావలెను

తెలుగు జ్యోతి అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలుబడుతున్న తెలుగు దినపత్రికలో పనిచేయుటకు జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గాల వారిగా ఆర్సి ఇన్చార్జిలు మండలాల వారీగా విలేకరులు కావలెను అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి...?

97009 59506



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 15 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | ఆదివారం 7 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM


## ప్రపంచస్థాయి ప్రమాణాలతో
# కోహెడ మార్కెట్



- ఎవరెంతా ఏడ్చినా ఆర్ఆర్ఆర్, అభివృద్ధి ఆగదు
- సమీకృత పండ్ల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- కోహెడలో 239 ఎకరాల్లో పండ్ల మార్కెట్ నిర్మిస్తున్న ప్రభుత్వం
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో సమీకృత మార్కెట్ నిర్మిస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా కోహెడలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ మనకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికంగా పండ్ల మార్కెట్?తో పాటు సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అంశాలపై ఆయన ప్రసంగించారు. నగరంలోని ఫ్రూట్ మార్కెట్‌ను కోహెడకు తరలించినప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారని గుర్తుచేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయన్న ఆయన ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ - మిగతా3లో



## కాక్రోచ్ పార్టీ భారీ నిరసన

- బొద్దింక మాస్కులతో హోజరైన యువత
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్
- కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్‌లో భారీ నిరసన
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్
- బొద్దింకల మాస్కులు ధరించి నిరసన తెలిపిన యువత

# త్వరలోనే నోటిఫికేషన్




- తెలంగాణలో నిరుద్యోగులకు రేవంత్ భారీ గుడ్ న్యూస్..
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.
- నిరుద్యోగులకు గుడ్ న్యూస్ అందించారు.
- పోలీస్ శాఖలో ఉద్యోగాలపై స్పష్టత ఇచ్చారు
- రాష్ట్రంలోని నిరుద్యోగులు ఎప్పటినుంచో ఈ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు

హైదరాబాద్

తెలంగాణలోని నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ శుభవార్త అందించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోలీసు ఉద్యోగాల భర్తీపై కీలక ప్రకటన చేశారు. త్వరలోనే 5 వేల పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. అతి త్వరలోనే 5 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వస్తుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 67760 - మిగతా3లో



## సెమీ కండక్టర్ పరిశ్రమలకు
# తెలంగాణ అనుకూలం

**ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా మలేషియా కంపెనీలను ప్రోత్సహించండి**
**భవిష్యత్తు అవసరాలు, సవాళ్లను ఎదుర్కొనేలా 'ఎకో సిస్టం' అభివృద్ధి**
**మలేషియా అత్యున్నత స్థాయి బృందం భేటీలో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్

సెమీకండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ అత్యంత అనుకూలమని... ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా మలేషియా కంపెనీలను ప్రోత్సహించాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా ప్రపంచస్థాయి సదుపాయాలతో కూడిన సెమీ కండక్టర్ 'ఎకో సిస్టం'ను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. మలేషియా - పెనాంగ్ డిప్యూటీ సీఎం వైబీ జగదీప్ సింగ్ దియో నేతృత్వంలోని ఆ దేశ అత్యున్నత స్థాయి ప్రతినిధుల బృందం శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'తెలంగాణ- మలేషియా(పెనాంగ్)' మధ్య సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఏఐ, ఇన్నోవేషన్స్, హ్యూమన్ క్యాపిటల్ డెవలెప్ మెంట్ - మిగతా3లో


## హిట్లర్ స్ఫూర్తితోనే
# హైడ్రా ఏర్పాటు

- తెలంగాణ హైడ్రా, ఈగల్ ఫోర్స్‌ను దేశమంతా ఆసక్తిగా చూస్తోంది
- హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- జలవనరుల కబ్జా అడ్డుకునేందుకోసమే హైడ్రాను ఏర్పాటు చేశామని వెల్లడి
- డ్రగ్స్ నివారణకు ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ దేశంలోనే ఉత్తమమైనదన్న సీఎం
- ఫామ్‌హౌస్‌ల కోసం చెరువులు ఆక్రమిస్తున్నారు



హైదరాబాద్

హైడ్రా ఏర్పాటుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జలవనరుల కబ్జాలను అడ్డుకునేందుకోసమే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో నేడు ఎవరైనా చెరువులు, కుంటల వంటివాటి జోలికి వెళ్లాలంటే భయపడుతున్నారని వివరించారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై మాట్లాడారు. ఈ సందర్భంగా వాటి ఏర్పాటు ఆవశ్యకతను - మిగతా3లో



## ఎస్ఐఆర్ లిస్ట్‌లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దు!

- త్వరలో పలురాష్ట్రాల్లో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ ప్రక్రియ
- లిస్ట్‌లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దు అయ్యే ఛాన్స్?!



## పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం


- 9 మంది మృతి!
- ఫిరోజ్‌పూర్‌లో ట్రక్కు- కంటైనర్ ఢీ
- 15 మందికి తీవ్ర గాయాలు
- ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించిన పోలీసులు
- కేరళలో టెంపో వ్యాన్, టిప్పర్ ఢీ
- ఇద్దరు మృతి- హరియాణాలో బస్సు ప్రమాదం



## దేశవ్యాప్తంగా వానలే వానలు

- తెలుగు రాష్ట్రాల్లోనూ భారీ వర్షాల హెచ్చరిక
- కేరళలో నైరుతి రుతుపవనాల ప్రవేశంతో వర్షాలు
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలకు ఐఎండీ అలర్ట్
- ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరిక

## 'మోదీ ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారు?'



- ప్రధాని నాయకత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- దేశంలోని ప్రతి వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని కాంగ్రెస్ ఆరోపణ
- మహిళలు, రైతులు, దళితులు, ఆదివాసీల హక్కులు దెబ్బతిన్నాయని ఖర్గే వ్యాఖ్యలు

## ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన అనిశ్చితితో ఉంది

- ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఈఏసీ మీటింగ్
- దేశ ఆర్థికాభివృద్ధి వ్యూహాలపై చర్చ
- ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల వేళ
- ఆర్థిక సలహా మండలి సభ్యులతో సమావేశమైన ప్రధాని మోదీ
- మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.5 వద్ద కొనసాగుతాయి
- కీలకమైన వాణిజ్య మార్గాలు, సప్లై చెయిన్‌లకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి



# ఆంధ్రప్రదేశ్‌లో తొలి క్రియేటర్ ఎకానమీ సమ్మిట్ విజయవంతం

**అమరావతిలో ఘనంగా జరిగిన 'క్రియేటర్స్ జోన్ డిజిటల్ సమ్మిట్ 2026'**




**అమరావతి, జూన్ 6:** భారత్ డిజిటల్ మీడియా ఫెడరేషన్ (భారత్ ఐవీఖీ), రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "క్రియేటర్స్ జోన్ డిజిటల్ సమ్మిట్ 2026" శుక్రవారం చినకాకానిలోని ప్రాంగణంలో విజయవంతంగా జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి డిజిటల్ క్రియేటర్లు, ఇన్నోవేటర్లు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విద్యార్థులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలి క్రియేటర్ ఎకానమీకి అంకితమైన ప్రధాన సదస్సుగా నిలిచిన ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా క్రియేటర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విద్యార్థులు మరియు ఇతర భాగస్వాములు పాల్గొన్నారు. కంటెంట్ సృష్టి, కృత్రిమ మేధస్సు , క్రియేటర్ మోనిటైజేషన్, మేధో సంపత్తి హక్కులు బ్రాండ్ భాగస్వామ్యాలు, వ్యవస్థాపకత వంటి అంశాలపై నిపుణులు ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. భవిష్యత్ క్రియేటర్ ఎకానమీ అవకాశాలపై చర్చలు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నిర్వహించిన "క్రియేటర్స్ జోన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026" కార్యక్రమంలో డిజిటల్ కంటెంట్, సృజనాత్మకత, సామాజిక ప్రభావం రంగాల్లో విశిష్ట కృషి చేసిన పలువురు డిజిటల్ క్రియేటర్లను సత్కరించారు. ఈ సందర్భంగా భారత్ డిజిటల్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ విశ్వ జవీ మాట్లాడుతూ, "క్రియేటర్ ఎకానమీ కొత్త ఆవిష్కరణలు, ఉపాధి, వ్యాపార అవకాశాలకు మార్గం సుగమం చేస్తోంది. ఈ సమ్మిట్ ద్వారా క్రియేటర్లకు అవసరమైన జ్ఞానం, పరిశ్రమతో అనుసంధానం, అవకాశాలను అందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో బలమైన క్రియేటర్ ఎకోసిస్టమ్‌కు పునాది వేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చాము" అన్నారు. భారత్ ఐవీఖీ సహ వ్యవస్థాపకులు, ఉపాధ్యక్షులు విపిన్ ఉన్ని మాట్లాడుతూ, "డిజిటల్ యుగంలో క్రియేటర్లే కొత్త తరహా వ్యవస్థాపకులు. క్రియేటివిటీని అవకాశాలతో అనుసంధానం చేస్తూ, కంటెంట్ క్రియేషన్‌ను కెరీర్ క్రియేషన్‌గా మార్చే వేదికను క్రియేటర్స్ జోన్ ద్వారా నిర్మిస్తున్నాము. క్రియేటర్లను శక్తివంతం చేయడం, సమాజాలను బలోపేతం చేయడం, భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడటం మా లక్ష్యం" అన్నారు. శ్రీమతి ధాత్రి రెడ్డి, , సీఈఓ మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మాట్లాడుతూ, "భవిష్యత్తు క్రియేటర్లు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులదే. ప్రతిభను ప్రోత్సహించే, ఆవిష్కరణలను పెంపొందించే వేదికలను నిర్మించడం లక్ష్యం. క్రియేటర్స్ జోన్ ద్వారా యువతకు జ్ఞానం, సాంకేతికత, నెట్‌వర్క్‌లు, అవకాశాలను అందించి డిజిటల్ ఎకానమీలో స్థిరమైన కెరీర్‌లను నిర్మించేందుకు తోడ్పడుతున్నాము" అన్నారు. ట్రూజోన్ సోలార్ బై సన్‌టెక్ సీఈఓ జక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ, "సుస్థిరత ఇప్పుడు ఒక ఎంపిక కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. పర్యావరణహిత శక్తి పరిష్కారాల వైపు దేశం అడుగులు వేస్తున్న ఈ సమయంలో ప్రజల్లో అవగాహన కల్పించడంలో క్రియేటర్ల పాత్ర కీలకం. ఆవిష్కరణ, సాంకేతికత, డిజిటల్ కథనాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే క్రియేటర్స్ జోన్ వంటి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉంది" అన్నారు. తెనాలి డబుల్ హార్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో వినియోగదారులు విశ్వసించే వ్యక్తుల కథలు, అనుభవాలు, సూచనల ద్వారా ఉత్పత్తులను తెలుసుకుంటున్నారు. ఆధునిక మార్కెటింగ్‌లో క్రియేటర్ ఎకోసిస్టమ్ కీలక భాగంగా మారింది. వినియోగదారుల ఎంపికలను ప్రభావితం చేస్తూనే తమ స్వంత డిజిటల్ వ్యాపారాలను నిర్మించుకునే క్రియేటర్లను ప్రోత్సహించడం ఎంతో అవసరం" అన్నారు. "గ్రామీణ మూలాల నుంచి డిజిటల్ ప్రపంచం వరకు" (From Rural Roots to Digital Reach) అనే ప్రధాన అంశంతో నిర్వహించిన ఈ సమ్మిట్, చిన్న పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల యువతకు డిజిటల్ వేదికల ద్వారా విస్తృత అవకాశాలు, మార్కెట్లు, ప్రేక్షకులను చేరుకునే మార్గాలను చర్చించింది.

Guest of honor in todayµs event were:
1)Dr Ashish Kulkarni (IICT DIRECTOR)
2)Smt. P. Dhatri Reddy IAS (CEO, RTIH)
3)Smt. Krishna Prasanna, badan I.P.S.(Vijayawada Cyber Crime DCP
4)Shri K. Pratap Shiva Kishore IPS( SP, Eluru Dist.)
5) Manasa Sharma, Rakasa Movie Director

ఆంధ్రప్రదేశ్‌లో క్రియేటర్ ఎకానమీని మరింత బలోపేతం చేయడానికి క్రియేటర్లు, స్టార్టప్‌లు, బ్రాండ్లు, విద్యా సంస్థలు మరియు ప్రభుత్వ భాగస్వాముల మధ్య సహకారాన్ని పెంపొందించే దీర్ఘకాలిక కార్యక్రమాలకు ఈ సమ్మిట్ నాంది పలికిందని నిర్వాహకులు తెలిపారు.

For media queries : KALYAN CHAKRAVARTHY @ 9381340098

# ఆంధ్రప్రదేశ్‌లో తొలి క్రియేటర్ ఎకానమీ సమ్మిట్ విజయవంతం







**తెలుగుజ్యోతి అమరావతి, జూన్ 6:** భారత్ డిజిటల్ మీడియా ఫెడరేషన్ (భారత్DMF), రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'క్రియేటర్స్ జోన్ డిజిటల్ సమ్మిట్ 2026' శుక్రవారం చినకాకానిలోని ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో క్రియేటర్ ఎకానమీకి అంకితమైన తొలి ప్రధాన సదస్సుగా నిలిచిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి 200 మందికి పైగా డిజిటల్ క్రియేటర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సమ్మిట్‌లో కంటెంట్ క్రియేషన్, కృత్రిమ మేధస్సు , క్రియేటర్ మోనిటైజేషన్, మేధో సంపత్తి హక్కులు , బ్రాండ్ భాగస్వామ్యాలు, వ్యవస్థాపకత వంటి అంశాలపై నిపుణులు ప్రత్యేక సెషన్లు నిర్వహించి అవగాహన కల్పించారు. అలాగే భవిష్యత్ క్రియేటర్ ఎకానమీ అవకాశాలు, డిజిటల్ రంగంలో ఉపాధి మరియు వ్యాపార అవకాశాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన 'క్రియేటర్స్ జోన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026' కార్యక్రమంలో డిజిటల్ కంటెంట్, సృజనాత్మకత, సామాజిక ప్రభావం రంగాల్లో విశిష్ట కృషి చేసిన పలువురు క్రియేటర్లను సత్కరించారు. "గ్రామీణ మూలాల నుంచి డిజిటల్ ప్రపంచం వరకు" అనే ప్రధాన అంశంతో నిర్వహించిన ఈ సమ్మిట్ రాష్ట్రంలో క్రియేటర్ ఎకానమీ అభివృద్ధికి, యువతకు కొత్త అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# మియాపూర్ ఫ్లైఓవర్, సీఎంసీ ప్రధాన కార్యాలయానికి సోమవారం శంకుస్థాపన

**ఏర్పాట్లను పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**





**తెలుగుజ్యోతి మియాపూర్, జూన్ 6:** మియాపూర్ చౌరస్తా నుంచి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు రూ.530 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఫ్లైఓవర్, అండర్‌పాస్ పనులు, సైబరాబాద్ మున్సిపల్ కమిషన్ (జవీజ) ప్రధాన కార్యాలయం సహా పలు అభివృద్ధి పనులకు జూన్ 8న సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం, ఏర్పాట్లను పి ఏ సి చైర్మన్ అరేకపూడి గాంధీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ చరిత్రలో ఒకే రోజు సుమారు రూ.2,000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగడం విశేషమన్నారు. మియాపూర్–ఆల్విన్ కాలనీ మధ్య 6 లేన్ల, 1790 మీటర్ల పొడవైన ఫ్లైఓవర్‌తో పాటు హఫీజ్‌పేట్–మియాపూర్, బాచుపల్లి–ఆల్విన్ చౌరస్తా మార్గాల్లో అండర్‌పాస్‌ల నిర్మాణం వల్ల ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా శేరిలింగంపల్లిని రాష్ట్రంలోనే అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని గాంధీ పేర్కొన్నారు. కార్య క్రమంలో సీఎంసీ, హెచ్ఐసీటీఐ ప్రాజెక్టు అధికారులు, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## "డా. శ్రీనివాస్ బాలగాని చలువ: న్యూరోమస్క్యులర్ స్కోలియోసిస్‌తో బాధపడుతున్న బాలుడికి పునర్జన్మ"




**తెలుగు జ్యోతి 06:**తూప్రాన్, ములుగు గ్రామానికి చెందిన 12 ఏళ్ల సాత్విక్ తీవ్రమైన న్యూరోమస్క్యులర్ స్కోలియోసిస్‌తో బాధప డుతున్నాడు. వం కర తిరి గిన వెన్నెముక వల్ల నడవలేని స్థితికి చేరుకు న్నాడు. గుం డ్లపో చంప ల్లి, కొంప ల్లిలోని డా. బాలగాని స్పైన్ ఆర్థో ఆసుపత్రి చీఫ్ స్పైన్ సర్జన్ డా. శ్రీనివాస్ బాలగాని ఆధ్వర్యంలో 8 గంటల పాటు సుదీర్ఘ శస్త్రచికిత్స జరిగింది. న్యూరల్ మానిటరింగ్ సిస్టమ్ సహాయంతో, మల్టిపుల్ స్క్రూలు, రాడ్లు అమర్చి వెన్నెముక వక్రతను విజయవంతంగా సరిచేశారు. శస్త్రచికిత్స అనంతరం సాత్విక్ పూర్తిగా కోలుకుని సొంతంగా నడుస్తున్నాడు. డాక్టర్ బృందం కృషితో బాలుడికి పునర్జన్మ లభించిందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఆత్మీయుల సమక్షంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు..




**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి మే 6:** ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి వివాహ వార్షికోత్సవ వేడుకలను ఆత్మీయుల సమక్షంలో ఆనందకరంగా ఆహ్లాద వాతావరణంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో బాగస్వాములై ప్రేమాభిమానాలు, ఆప్యాయతలతో కేక్ కట్ చేయించిన ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు లీలా ప్రసాద్, హనుమయ్య చౌదరి, నాయుడు, వెంకటరావు, చక్రపాణి,కొమ్మినేని రాంబాబు, రవి, రాజేంద్ర ప్రసాద్, బాషా, వినోద్ చౌదరి, ఎం.ఆర్.కె. చౌదరి, ప్రసాద్, వెంకటరావు, పెద్దబాబు, సింహాచలం, వి.వి.కె. వరుణ్, సత్యనారాయణ, చిన్నా, నాని (నరేష్), వీరేంద్ర, సాత్విక్, సాయి, రవి, గోపీ, రామకృష్ణ, యశ్వంత్, శ్రీధర్, తులసి, చరణ్, రాము, పవన్ రెడ్డి, బాలు, శేఖర్ నాయుడు లకు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీ అందరి ప్రేమాభిమానాలు , ఆశీస్సులు మాకు ఎంతో విలువైనవి మా జీవితంలోని ఈ ప్రత్యేక రోజును మరింత ఆనందమయంగా, చిరస్మరణీయంగా మార్చిన మీ అందరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు.

## ఘనంగా మర్రాపు సింహాచలం జన్మదిన వేడుకలు..

**పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, టీం సభ్యులు..**



**తెలుగుజ్యోతి, మియాపూర్ మే 6:** మియాపూర్ డివిజన్ కి ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు మర్రాపు సింహాచలం పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు బాషా, వెంకట్రావు,వినోద్ చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, సుదులగుంట ప్రసాద్,తులసి, శ్రీకాంత్, పెద్దబాబు, రవి, కమలాకర్ రెడ్డి, వరుణ్ , బాలు, గోపి, సాయి పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం, సద్భావనకు చిహ్నం గా నిలచింది.

# డంపింగ్ యార్డ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్నా నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

**దుర్వాసనతో పది రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న చుట్టుపక్కల కాలనీలు**

**సమస్యలపై చిత్తశుద్ధి లేని డిప్యూటీ కమీషనర్ మాకు వద్దు**

**కార్యాలయానికి పరిమితమవుతున్న కమిషనర్, సంబంధిత అధికారులు**










**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 6** నిజాంపేట సిఎంసి సర్కిల్ నిజాంపేట్, బాచుపల్లి సర్కిల్లో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ వచ్చే వాహనాలు రోడ్డుపైనే చెత్తను డంపింగ్ చేయడంతో 10 రోజులుగా డబల్ బెడ్ రూమ్స్ వాసులకు, రాజీవ్ గృహకల్ప ,సాయి నగర్ కాలనీవాసులు వాటి నుండి వచ్చే దుర్గంధంతో శ్వాస కోస వ్యాధులు కలరా మలేరియా వంటి జరాలు వస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాంబశివరెడ్డికి విన్నవించడంతో శనివారం వారి ఆధ్వర్యంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ స్థానిక అప్పటి 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, తో కలిసి డంపింగ్ యార్డ్ ప్రదేశానికి వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితిని పరిశీలించి అధికారులు ఇక్కడ ఉన్న రోడ్డుపై చెత్తను వెంటనే తరలించాలని స్థానికులతో కలిసి టెంటు వేసి ధర్నా చేశారు. ధర్నాలో పాల్గొన్నవారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూములు నిర్మిస్తే ఇప్పటి ప్రభుత్వం ఉన్న బిల్డింగులకు సరైన సదుపాయాలను కూడా కల్పించడంలో విఫలమవుతుందన్నారు. కెసిఆర్ కట్టించిన డబల్ బెడ్ రూమ్లను మేము కట్టించినామని కాంగ్రెస్ నాయకులు డబ్బాకొట్టుకొని రోడ్డుపై తిరుగుతున్నానన్నారు. నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమస్యలను గాలికి వదిలేసారని వారు కార్యాలయంలో కుర్చీకే పరిమితమవుతున్నారని వారికి ప్రజల నుండి వచ్చే టాక్స్ ల పై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమాలను పరిశీలించే ఓపిక డిప్యూటీ కమిషనర్ కు లేదన్నారు. డిప్యూటీ కమిషనర్ అక్రమ సంపాదన పై ఉన్న శ్రద్ధ సమస్యలపై లేదని డిప్యూటీ కమిషనర్ కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏటీఎంగా మారారన్నారు. గత పది రోజులుగా చెత్త డంపింగ్ రోడ్డుపై వేస్తున్న డిప్యూటీ కమిషనర్ దీనిపై స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. రెండు రోజులలో రోడ్డుపై ఉన్న చెత్తను తరలించకపోతే మున్సిపల్ కార్పొరేషన్ దగ్గరికి చెత్త ఆటోలు, ట్రాక్టర్లను తీసుకొని వచ్చి అక్కడే డంపింగ్ చేసి ధర్నా చేస్తామన్నారు. డిప్యూటీ కమిషనర్ పై ఎన్నో ఆరోపణలు వచ్చి ఏసీబీ దాడులు జరిగిన డిప్యూటీ కమిషనర్ను ఇక్కడి నుండి బదిలీ కాకుండా కొంతమంది కాంగ్రెస్ నాయకులు కొమ్ముకాస్తున్నారు అన్నారు. బిఆర్ఎస్ గత పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఇక్కడ ఏ రోజు కూడా రోడ్డుపై చెత్త వేయలేదని నిజాంపేట నుండి గండి మైసమ్మ రోడ్డుకు వెళ్లడానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ శంబి పూర్ రాజు సహాయ సహకారాలతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో100 ఫీట్ల రోడ్డును మంజూరు చేయించి రోడ్డు వేయిస్తే ఇప్పుడు ఆ రోడ్డుపైన మొత్తం చెత్తను పోస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిజాంపేటకు దేశస్థాయిలో రెండుసార్లు స్వచ్ఛ కార్పొరేషన్ అవార్డు అందుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చెత్త కార్పొరేషన్ అవార్డు అందుకుంటుందన్నారు. చిత్తశుద్ధి లేని అధికారులు కార్పొరేషన్ లో ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అని అన్నారు. ఇది కాంగ్రెస్ ప్రజా పాలన కాదు అని ప్రజలను భక్షించే పాలనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని వారు ప్రజలకు ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టకుండా కాలయాపన చేస్తుంది అన్నారు. ఇది ప్రజా పాలన కాదు ప్రజలను పీడించే పాలనాని కాంగ్రెస్పై ధ్వజమెత్తారు. ప్రజలను ఇబ్బంది పెట్టడమే కాంగ్రెస్ పాలన అని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధు, అంజిబాబు, జలగం చంద్రయ్య, బిక్షపతి డబల్ బెడ్ రూమ్ అధ్యక్షుడు మహమ్మద్ సలీం, రాం నరసయ్య, గోపాల్ నాయక్, నర్మదా జ్యోతి సుకన్య స్వర్ణకుమారి పద్మ తదితర చుట్టుపక్కల కాలనీవాసులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో మరో 210 మంది చిన్నారులకు సైకిల్ పండగ చేసిన జగ్గారెడ్డి

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు విడుదల వారిగా సైకిల్ పంపిణీ.**

**తెలుగు జ్యోతి న్యూస్ చున్నారు సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు విడతల వారిగా సైకిల్ పంపిణీ కార్యక్రమం కొనసాగింది. ఇప్పటివరకు 400 మంది చిన్నారులకు విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన జగ్గారెడ్డి. సంగారెడ్డి పట్టణంలో శనివారం మరో 210, చిన్నారులకు సైకిల్ పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం చదువుల పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పి ఎస్ ఆర్ గార్డెన్లో ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. స్వయంగా సైకిల్ అందజేశారు. 5 సంవత్సరాలు మొదలుకొని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిల్ అందజేశారు. చిన్నారులకు, బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిల్లు అందజేశారు. గత వారం టోకెన్లు ఇచ్చిన వారికి శనివారం సైకిల్ పంపిణీ చేశారు టోకెన్లు లేని చిన్నారులకు మరోసారి సైకిల్ పంపిణీ చేసేందుకు వీలుగా అందరు చిన్నారుల ఆధార కార్డ్స్ పేరెంట్స్ ఫోన్ నంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిల్స్ రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దు అని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిల్లు పంపిణీ చేస్తాను అని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జి మాథ్యూస్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన క్రైస్తవ దైవ సేవకుల సదస్సు.

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 6 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.** ఘనంగా జరిగిన క్రైస్తవ దైవ సేవకుల సదస్సు. యువశక్తి వట్టిపల్లి మండల కేంద్రంలో (ప్రేయర్ టవర్ చర్చిలో కీర్తన సేవకల) సదస్సు ఏర్పాటు చేయబడింది. జిల్లా ఇంచార్జ్ జె సామేలయ్య సేవకులను ఉద్దేశించి మాట్లాడినారు. సేవకులందరూ ఐక్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. క్రీస్తు బోధనను అనుసరించి నిల్చుకోవాలని వారు సూచించారు. సంఘాలలో దుర్బోధలను చేస్తూ సంఘాలను కొందరు సేవకులు భ్రష్టుపట్టిస్తున్నారు అన్నారు. వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి దుర్బోధన ఖండిస్తూ సక్రమమైన క్రీస్తు బోధలను అనుసరిం చాలని వారి సేవకులకు సూచించారు. ఈ సదస్సు లో బి విజయ్ కుమార్ పాస్టర్, ఏ బోయస్ పాస్టర్, బి లాజర్ పాస్టర్, బి సాయి లు పాస్టర్, జీవన్ పాస్టర్. తదితరులు పాస్టర్లు సంఘ సేవకులు దైవజనులు పాల్గొన్నారు.



## న్యూరోమస్క్యులర్ స్కోలియోసిస్‌తో బాధపడుతున్న బాలుడికి పునర్జన్మ

**డా. శ్రీనివాస్ బాలగాని ఆధ్వర్యంలో విజయవంతమైన శస్త్రచికిత్స**




**తెలుగు జ్యోతి, ములుగు జిల్లా,జూన్ 6:** ములుగు జిల్లా తూప్రాన్ గ్రామానికి చెందిన 12 ఏళ్ల సాత్విక్ తీవ్రమైన న్యూరోమస్క్యులర్ స్కోలియోసిస్ వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితికి చేరుకున్నాడు. వెన్నెముక తీవ్రంగా వంకర తిరగడంతో అతని రోజువారీ జీవితం కష్టసాధ్యంగా మారింది. ఈ నేపథ్యంలో గుండ్లపోచంపల్లి, కొంపల్లిలోని డా. బాలగాని స్పైన్ ఢ ఆర్థో ఆసుపత్రిలో చీఫ్ స్పైన్ సర్జన్ డా. శ్రీనివాస్ బాలగాని ఆధ్వర్యంలో సుమారు 8 గంటల పాటు క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించారు. ఆధునిక ×ూచీవీ న్యూరల్ మానిటరింగ్ సిస్టమ్ సహాయంతో వెన్నెముకలో మల్టిపుల్ స్క్రూలు, రాడ్లు అమర్చి వక్రతను విజయవంతంగా సరిచేశారు. శస్త్రచికిత్స అనంతరం సాత్విక్ ఆరోగ్యంగా కోలుకుని స్వయంగా నడుస్తుండటంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ శ్రీనివాస్ బాలగాని మరియు వైద్య బృందం కృషి వల్ల తమ కుమారుడికి కొత్త జీవితం లభించిందని తల్లిదండ్రులు తెలిపారు.

## నందిగామలో డబుల్ బెడ్‌రూం కాలనీలో త్రాగునీటి బోరు మోటర్ ప్రారంభించిన సర్పంచ్ కొమ్ము కృష్ణ



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 6** గ్రామాభివృద్ధిలో భాగంగా డబుల్ బెడ్‌రూం కాలనీ నివాసితుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ శనివారం నూతన త్రాగునీటి బోరు మోటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జలమే జీవం.. నీటి పొదుపే ప్రగతికి మలుపు" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని అవసరానికి తగ్గట్టుగా వినియోగించి, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందించేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. కాలనీలో తాగునీరు, రోడ్లు, విద్యుత్, పారిశుధ్య సదుపాయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రామ ప్రజలు తాగునీటి బోరు మోటర్ ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ కొమ్ము కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్, బొమ్మగల్ల నర్సింలు, నాయకులు బి. కృష్ణ యాదవ్, బొమ్మగల్ల లింగం, సాయిబాబు, మంగలి శ్రీను, కారోబార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చేగూరులో రూ.72.20 లక్షల బీటీ రోడ్డు పనులకు శ్రీకారం

**గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు**

**--గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం**



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 6** నందిగామ మండలంలోని చేగూరు గ్రామంలో ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక ఫంక్షన్ హాల్ నుంచి బండోనిగూడ తండా వరకు రూ.72.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి నిర్మాణానికి గ్రామ ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంకాల శ్రీశైలం మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే తండా వాసులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు రాకపోకల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి చేగూరు గ్రామ పరిధిలోని సర్పంచులు బుగ్గ సాలయ్య, గొర్లపల్లి అశోక్, పసుల బుచ్చయ్య, ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, సింగిల్ విండో డైరెక్టర్ సియెట్ మల్రెడ్డి, షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరూర్ సతీష్, బండోనీగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, కాంగ్రెస్ నాయకుడు పసుల పాండు, టీచర్ పాండు, చేగుర్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో మహిళల భద్రతపై ఎస్పీ అవగాహన చేశారు.




**తెలుగు జ్యోతి శనివారం 6, జూన్ సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు భద్రత, ఫోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య, కొండాపూర్ మండలం తాసిల్దార్ బి అశోక్, కొండాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సోమేశ్వరి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సదాపూర్ మాజీ సర్పంచ్ రామ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.




**తెలుగు జ్యోతి న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రామ గౌడ్, లక్ష్మణ్ గౌండ్ల ల జన్మదిన వేడుకలు సైదాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వారికి శాలువాలతో సత్కరించి పూల గుచ్ఛం అందించి, కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు చింతకుంట మల్ల గౌడ్ మాజీ జెడ్ పి టి సి సభ్యులు మాజీ సర్పంచ్ సైదాపూర్ ,గ్రామ బిఆర్ఎస్ నాయకులు మంగ శారం మైపాల్, మరియు పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె

**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ–ఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా తన ఆధీనంలోకి తీసుకుంది. సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం. ఈ ఆపరేషన్‌తో అమూల్యమైన ప్రకృతి, చారిత్రక సంపదకు హైడ్రా రక్షణ కవచం ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించిన ఈ భూమిలో అద్భుతమైన రాతి శిలలు, గుహలు, పచ్చని చెట్లు ఉన్నాయి. ఈ చారిత్రక సంపదను కాపాడాలంటూ 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్నారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, 2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్ఎండీఏ భూమిని హైడ్రా కాపాడింది. ఈ ఆపరేషన్‌పై 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వ్యూ పాయింట్లు, చారిత్రక గుట్టలను కాపాడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు హైడ్రాను అభినందించారు. స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సైతం ప్రభుత్వ చొరవను కొనియాడారు. ఇదే సమయంలో, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒకవైపు ఎత్తైన కొండలు, మరోవైపు జలకళతో నిండిన చెరువుతో ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## టీజీపీఎస్సీ నుంచి మరో ఉద్యోగ ప్రకటన

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వరుసగా శుభవార్తలు అందిస్తోంది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియలో స్పష్టమైన వేగం కనబరుస్తూ, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే రెండో కీలక ఉద్యోగ ప్రకటనను జారీ చేసింది. రాష్ట్ర విద్యాశాఖలో పరిపాలన, పర్యవేక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీవైఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్–1 పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 గెజిటెడ్ స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. చాలాకాలంగా ఖాళీగా ఉన్న ఈ ఉన్నత స్థాయి పోస్టులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థల పనితీరును మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నియామకాలు విద్యా వ్యవస్థలో క్షేత్రస్థాయి పర్యవేక్షణను పటిష్ఠం చేయడానికి దోహదపడతాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల అర్హతలకు సంబంధించి కమిషన్ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. 2026 జులై 1 నాటికి అభ్యర్థుల వయస్సు తప్పనిసరిగా 18 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లుగా నిర్ణయించారు. అయితే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయని కమిషన్ స్పష్టం చేసింది. ఈ సడలింపుల వల్ల సీనియర్ అభ్యర్థులకు సైతం దరఖాస్తు చేసుకునేందుకు మంచి అవకాశం లభించనుంది. అర్హులైన అభ్యర్థులు జూన్ 12వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో తమ

# షి టీమ్ అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ ఎస్.రష్మి పెరుమాళ్

**సిద్దిపేట :** పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. సీపీ రష్మి పెరుమాళ్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా షి టీమ్ ఆధ్వర్యంలో సురభి మెడికల్ కాలేజీలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ.బి. దుర్గ, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. లక్ష్మీబాబు ,కళాశాల ఏఓ అమృత్ పాల్ సింగ్, మరియు ఎంబీబీఎస్, నర్సింగ్ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ వైద్యులు, పోలీసులు 24 గంటలూ ప్రజల కోసమే శ్రమిస్తారని, నిరంతరం బాధల్లో ఉన్న ప్రజలను చూస్తూ,ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాల్సిన బాధ్యత ఈ రెండు రంగాలపై ఉందన్నారు. ప్రస్తుతం 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని సాధ్యమైనంత తక్కువగా పంచుకోవాలని, ఆన్‌లైన్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడాలని కోరారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే, డబ్బులు లేదా డేటా దుర్వినియోగం కాకుండా ఉండటానికి ముందే సిమ్ కార్డ్‌ను మరియు బ్యాంకు



ఖాతాలను బ్లాక్ చేయాలని సూచించారు. విద్యార్థి జీవితంలో ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకోవాలని పిలుపునిచ్చారు. జీవితంలో డ్రగ్స్‌కు ఎట్టిపరిస్థితుల్లోనూ 'నో' చెప్పాలని స్పష్టం చేశారు. సిద్దిపేటలో డ్రగ్స్ బారిన పడిన వారి కోసం డీ-అడిక్షన్ సెంటర్ అందుబాటులో ఉందని, ఎవరైనా వ్యసనపరులు ఉంటే అక్కడ చేర్పించేలా సమాచారం ఇవ్వాలన్నారు.

# గ్రామసభలతో ప్రజా సమస్యలు పరిష్కారం

**కరీంనగర్ :** పచ్చదనం-పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతాయని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పైపులైన్ల మరమ్మత్తులు, ఓ నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ వర్షపు నీటిని సంరక్షించాలన్నారు. పచ్చదనం, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్యం వంటి వంటి చిన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామాలే జాతీయస్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,వసతులను సద్వినియోగం చేసుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. నిబంధనల మేరకుచెత్త నిర్వహణ చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్,బడిబాట గురించి



వివరించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ సర్ లో భాగంగా ఓటరు నమోదు జాబితా, మ్యాపింగ్ ప్రక్రియ గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

**పారిశుధ్య వాహనాలకు అప్పగించాలి**

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి**

**జల వనరులు సంరక్షించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**




**రాజన్న సిరిసిల్ల జిల్లా :** ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక× 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలోని ప్రగతి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, షి టీమ్, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు చెత్త బుట్టలు పంపిణీ చేయాలని, బట్ట సంచులు ఇవ్వాలని, గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి.. స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, జగ్గులు ఇవ్వాలని ప్రతి వేడుకలకు ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు. నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మేట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జల వనరులు సంరక్షించాలని, ఇంకుడు గుంతలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, చెరువులు, గ్రామంలోని ఇంకుడు గుంతలు, పామ్ పాండ్ లు సిద్ధంగా ఉంచాలని పిలుపు నిచ్చారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ నెల 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా 2720 ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, సర్పంచ్ జ్యోతి, మిషన్ భగీరథ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ లిస్ట్‌లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దు!

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ముగియగా, త్వరలో తెలంగాణలోనూ ప్రారంభం కానుంది. అయితే, ఎస్ఐఆర్ అనంతరం విడుదల చేసిన ఓటరు లిస్ట్?లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా బంగాల్‌లో కొలువుదీరిన సువేందు అధికారి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అనర్హులైన లబ్ధిదారులు, అక్రమ విదేశీ పౌరుల రేషన్? కార్డులను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరా శాఖ ఆదేశాలు జారీ చేసింది. 2026 ఓటరు లిస్టులో అనర్హులుగా తేలిన పీడీఎస్ లబ్ధిదారులను గుర్తించి వారి పేర్లను రేషన్ కార్డు నుంచి తొలగించనున్నారు. వాస్తవానికి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జూన్ 4నే విడుదలయ్యాయి. అంతేకాదు, ఈ ప్రక్రియను త్వరితగతిన జూన్? 15 నాటికి పూర్తి చేయాలని కంకణం కట్టుకుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టంగా సూచించింది. రాష్ట్ర ఆహార పంపిణీ వ్యవస్థలో దీర్ఘకాలంగా పేరుకుపోయిన అక్రమాలను తొలగించేందుకు ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వంలో ఫుడ్ అండ్? కార్పొరేషన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అశోక్? కిర్తానియా, ఆహార శాఖను పూర్తిగా అవినీతి రహితంగా మార్చాలని పిలుపునిచ్చారు. 'ఖాద్య సాథి' పథకం కింద ఏటా ప్రభుత్వం వెచ్చించే వందల కోట్ల రూపాయల ప్రజాధనం పక్కదారి పట్టకుండా చూడటమే సువేందు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**లిస్టులో పేరు లేకుంటే రేషన్ కట్?!**

అయితే, బంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. అయితే, అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాను సవరించడానికి చేపట్టిన 'ఘూణణ' (అందుబాటులో లేనివారు, నివాసం మారినవారు, మరణించినవారు లేదా



నకిలీలు) పరిశీలన ప్రక్రియను ఇప్పుడు రేషన్ కార్డుల రద్దుకు ప్రధాన సాధనంగా ఉపయోగిస్తున్నారు. అయితే, అందుకు సంబంధించి ప్రత్యేకంగా ఐదు కేటగిరీల వినియోగదారులను గుర్తించి వారి కార్డులను రద్దు చేయనున్నారు. మొదటిగా 2015 డిసెంబర్ 16 నాటి డ్రాఫ్ట్ లిస్ట్‌లో లేనివారు, ఫామ్–6 ద్వారా జాబితాలో మళ్లీ పేరు నమోదు చేసుకోని వారి కార్డులు రద్దు అవుతాయి. రెండోది, మ్యాపింగ్ చేయకుండా ఉండి, విచారణ తర్వాత తిరస్కరణకు గురైన వ్యక్తులను ఈ జాబితాలో చేరుస్తారు. ఇక, మూడో, నాల్గవ కేటగిరీల కింద, డ్రాఫ్ట్ లిస్ట్ రెండో దశలో మినహాయించిన వారి కార్డులు, న్యాయపరమైన తీర్పు తర్వాత తొలగించిన వారి కార్డులు ఇకపై చెల్లుబాటు కావు. అంతేకాకుండా, 2026 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీలో ఘూణణగా గుర్తించిన వారిని తనిఖీ చేసి కార్డులను రద్దు చేస్తారు.

**కొంతమందికి తాత్కాలిక ఉపశమనం**

అయితే, ఈ కఠిన నిబంధనల నుంచి కొంతమందికి తాత్కాలిక ఉపశమనం లభించనుంది. ఎస్ఐఆర్ ట్రిబ్యునల్‌లో తమ పేరు చేర్చాలని అప్పీల్ చేసుకున్న వారు, లేదా పౌరసత్వ సవరణ చట్టం కింద పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న వారి రేషన్ కార్డులను ప్రస్తుతానికి అమలులోనే ఉంటాయి. అలాగే వారి దరఖాస్తులు లేదా అప్పీళ్లు పూర్తయ్యే వరకు వారికి ఎప్పటిలాగే రేషన్ సరుకులు అందుబాటులో ఉంటాయి. అయితే, ఈ మినహాయింపు పొందాలంటే లబ్ధిదారులు తమ దరఖాస్తుకు సంబంధించిన సరైన పత్రాలను ప్రభుత్వ ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఏరియా ఇన్‌స్పెక్టర్ క్షేత్రస్థాయికి వచ్చి ఈ పత్రాల నిజానిజాలను స్వయంగా పర్యవేక్షిస్తారు. ఒకవేళ వ్యక్తి తన క్లెయిమ్‌కు మద్దతుగా చెల్లుబాటు అయ్యే పత్రాలను సమర్పించడంలో విఫలమైతే, సంబంధిత అధికారి రేషన్ కార్డు రద్దుకు సిఫార్సు చేస్తారు. దాని ఆధారంగా ఉన్నతాధికారులు తుది నిర్ణయం వెలువరిస్తారు.

# ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన అనిశ్చితితో ఉంది

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆర్థిక సలహా మండలి(ఈఏసీ) సభ్యులతో సమావేశమయ్యారు. మన దేశ ఆర్థిక వృద్ధిని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన వ్యూహాలు, చర్యలు గురించి చర్చించారు. సామాన్య ప్రజల జీవన సౌలభ్యం, వ్యాపార నిర్వహణ సౌలభ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టాల్సిన సంస్కరణలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత్?పై, అలాగే ప్రపంచంపై చూపే ప్రభావంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. రిజర్వ్? బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశం జరిగిన మరుసటి రోజే ఈ సమావేశం జరగడం గమనార్హం.

**భారత్ వృద్ధి పథం**

కాగా, శుక్రవారం ఆర్‌బీఐ గవర్నర్ కీలక ప్రకటనలు చేశారు. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, సప్లై చెయిన్ అంతరాయాలు ఉన్నప్పటికీ, రెపోరేటును 2.52 శాతం వద్ద యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయంలో తాము తటస్థ వైఖరిని అవలంబిస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, స్థూల ఆర్థిక పరిస్థితులను సమీక్షించిన తర్వాత, లిక్విడిటీ అడ్జస్ట్‌మెంట్ ఫెసిలిటీ కింద రెపో రేటును మార్చకుండా 5.25 శాతం వద్దే ఉంచాలని ఎంపీసీ నిర్ణయించిందని చెప్పారు. దీని ప్రకారం, స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ 5 శాతం వద్ద, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.5 వద్ద కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన



అనిశ్చితితో ఉందని, కీలకమైన వాణిజ్య మార్గాలు, సప్లై చెయిన్‌లకు అవాంతరాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వీటికి తోడు మార్కెట్ ఒడుదొడుకులు లాంటి సవాళ్లు ఎదుర్కొంటున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే గతంలో వచ్చిన ఇలాంటి పరిస్థితులతో పోల్చితే, నేడు భారత్? మరింత పటిష్టంగా ఉందని, సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొంటోందని అన్నారు. అయితే ప్రస్తుతం ఎదురవుతున్న అవాంతరాలను మనదేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి వచ్చిన ఒక అవకాశంగా పాలసీదారులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

**ఇంధన దిగుమతులు తగ్గించుకోవాలి!**

పశ్చిమాసియా సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో, గత నెలలో ప్రధాని మోదీ భారత పౌరులకు 7 విజ్ఞప్తులు చేశారు. ప్రధానంగా దిగుమతి చేసుకునే ఇంధనంపై ఆధారపడడం తగ్గించాలని, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ఉపయోగించి, దేశ ఆర్థిక రక్షణకు సహకరించాలని ప్రజలను కోరారు. వీటితోపాటు ఇంటి నుంచి పనిచేయడం (వర్క్? ఫ్రమ్? హోమ్?)కు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంధన వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. కనీసం ఒక ఏడాదిపాటు విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే వాడాలని, వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్) వైపు మళ్లాలని, బంగారం కొనుగోళ్లను నియంత్రించాలని పేర్కొన్నారు. అంతేకాదు ముడి చమురు ధరల్లో వచ్చే ఒడుదొడుకులను తట్టుకోవడానికి, భారతదేశ రవాణా విధానంలో మార్పు రావాలని ప్రధాని మోదీ కోరారు. మెట్రో, ప్రభుత్వ రవాణా సౌకర్యాలను ఉపయోగించాలని, పెట్రోల్?, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు వాహనాలు తప్పనిసరి అయినప్పుడు 'కార్ పూలింగ్?' పద్ధతిని ఎంచుకోవాలని, వీలైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగాన్ని పెంచాలని సూచించారు. వస్తువుల రవాణా కోసం రైల్వే మార్గాలను వాడుకోవాలని అన్నారు.

**అంచనాలను మించి**

ఇదిలా ఉండగా, జూన్ 5న విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం, 2025–26 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం (క్యూ4)లో భారత ఆర్థిక వ్యవస్థ మార్కెట్ అంచనాలకు మించి రాణించింది. వార్షిక ప్రాతిపదికన వాస్తవ స్థూల దేశీయోత్పత్తి (రియల్ జీడీపీ) వృద్ధిరేటు 7.8 శాతంగా ఉండగా, పూర్తి సంవత్సర వృద్ధి రేటు 7.7 శాతంగా నమోదు అయ్యింది. స్థిర ధరల ప్రకారం, 2025–26 నాలుగో త్రైమాసికంలో వాస్తవ జీడీపీ రూ.87.77 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.81.40 లక్షల కోట్ల కోట్ల కంటే చాలా ఎక్కువ. ఇక ప్రస్తుత త్రైమాసికానికి నామినల్ జీడీపీ రూ.94.65 లక్షల కోట్లుగా అంచనా.

# కాక్రోచ్ పార్టీ భారీ నిరసన

దేశ రాజధాని దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శనివారం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది యువత, విద్యార్థులు ఆందోళనలో పాల్గొన్నారు. దేశ విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం పెంచాలని, పరీక్షలు, నియామక ప్రక్రియల్లో జరుగుతున్న అక్రమాలకు బాధ్యత వహించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న పలువురు యువకులు బొద్దింకల మాస్కులు ధరించి, చేతుల్లో పూలతో నిరసన వ్యక్తం చేశారు. కొంతమంది పాఠశాల విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు.

**'విద్యా వ్యవస్థపై అసంతృప్తి'**

దేశ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో తాము దిల్లీకి వచ్చినట్లు నిరసనలో పాల్గొన్న మధ్యప్రదేశ్?కు చెందిన విద్యార్థి రాహుల్ ఓఝా 'ఈటీవీ భారత్'?కు తెలిపారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్, సీబీఎస్ఈ, సీయూఈటీ–యూజీ పరీక్షల నిర్వహణలో తలెత్తిన సమస్యలపై తమ ఆందోళన కొనసాగుతోందని చెప్పారు. ఈ నిరసనల ద్వారా విద్యా వ్యవస్థలో సంస్కరణలు వస్తాయని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దిల్లీకి చెందిన మరో విద్యార్థి అంకిత్ గౌతమ్ మాట్లాడుతూ, దేశ విద్యా వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు కేంద్ర విద్యాశాఖ బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు. తరచూ జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షల నిర్వహణలో లోపాలపై యువతలో తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు. విద్యా వ్యవస్థలో మెరుగుదల కోసం జవాబుదారీతనం అవసరమని, అందుకే మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.



**యువత భయపడదంటూ అభిజీత్ వ్యాఖ్యలు**

అమెరికా నుంచి దిల్లీకి వచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే విమానాశ్రయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆత్మకథ పుస్తకాన్ని పట్టుకుని కనిపించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ యువత ఇకపై భయపడబోదని, తమ హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. ఈ ఉద్యమం శాంతియుత ప్రజాస్వామ్య పోరాటమని, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం యువత ఏకమవుతోందని పేర్కొన్నారు.

**జవాబుదారీతనం కావాలన్న సీజేపీ**

గత నెల రోజులుగా వెలుగులోకి వచ్చిన పరిణామాలు విద్యాశాఖ పనితీరు, పరీక్షల నిర్వహణలో ఉన్న లోపాలను బయటపెట్టాయని సీజేపీ ప్రతినిధి ఆరోపించారు. ఇటీవల సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ చైర్మన్, కార్యదర్శుల బదిలీలను ప్రస్తావిస్తూ, యువత కోరుకుంటున్నది కేవలం అధికారుల బదిలీలు కాదని, నిజమైన జవాబుదారీతనమని పేర్కొన్నారు. సమస్యల మూల కారణాలను పరిష్కరించే చర్యలే అవసరమని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశాల్లో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అవసరమని నిరసనకారులు స్పష్టం చేశారు.

**కట్టుదిట్టమైన భద్రత**

జంతర్‌మంతర్‌లో నిరసన నిర్వహించేందుకు దిల్లీ పోలీసులు అధికారిక అనుమతి ఇచ్చినట్లు సీజేపీ తెలిపింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ధర్నా, ప్రదర్శన చేపట్టేందుకు అనుమతులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన దరఖాస్తు ముందుగానే అందిందని పోలీసులు వెల్లడించారు. నిరసన నేపథ్యంలో జంతర్ మంతర్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆందోళన ప్రదేశానికి వెళ్లే రహదారుల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, నగర సరిహద్దు ప్రవేశ ద్వారాలు, ఇతర సున్నిత ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించారు. దిల్లీలో పాటు కీలక ప్రాంతాల్లో వెయ్యికి పైగా పోలీసు సిబ్బందిని విధుల్లో నియమించారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

## దేశవ్యాప్తంగా వానలే వానలు

కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన నేపథ్యంలో దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే రెండు నుంచి మూడు రోజుల్లో దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శనివారం వెల్లడించింది. జూన్ 6 నుంచి 12వ తేదీల వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తాజాగా పేర్కొంది. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా కోస్తా ప్రాంతాలు సహా మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, స్థానిక అధికారుల సూచనలు పాటించాలని సూచించింది. ఇక ఈశాన్య భారతంలోని అన్ని ఏడు రాష్ట్రాల్లో జూన్ 12 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అసోం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని పేర్కొంది. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అండమాన్ నికోబార్ దీవులు, బంగాల్ బెంగాల్, సిక్కిం ప్రాంతాల్లో కూడా విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఈ ప్రాంతాల్లో జూన్ 12 వరకు వర్షాలు కొనసాగవచ్చని అంచనా వేసింది.

**భారీ నుంచి అతి భారీ వర్షాలు**

నైరుతి రుతుపవనాల ప్రభావం పశ్చిమ తీర ప్రాంతాల్లో మరింత స్పష్టంగా కనిపిస్తోంది. కర్ణాటక తీర ప్రాంతాలు, కేరళ, గోవా, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో వరుసగా పలురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో ఆయా రాష్ట్రాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

మరోవైపు దేశ రాజధాని దిల్లీలో గత కొన్ని రోజులుగా వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. వర్షాలు, ఉరుములు, ఈదురుగాలుల కారణంగా ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే తగ్గాయి. శుక్రవారం దిల్లీలో గరిష్ఠ ఉష్ణోగ్రత 35.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇది సాధారణ స్థాయి కంటే 4.2 డిగ్రీలు తక్కువ. కనిష్ఠ ఉష్ణోగ్రత 26 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది.

శనివారం దిల్లీలో పాక్షిక మేఘావృత వాతావరణం కొనసాగుతుందని ఐఎండీ అంచనా వేసింది. తేలికపాటి వర్షాలు, ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు, మత్స్యకారులు ప్రత్యేక అప్రమత్తత పాటించాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నైరుతి అరేబియా సముద్రానికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా, కొన్ని సందర్భాల్లో అవి 65 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని పేర్కొంది.

## పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

పంజాబ్‌లో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పికప్? ట్రక్కు–కంటైనర్ ఢీకొన్న ఘటనలో 9 మంది మృతిచెందారు. 15 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ముగ్గురు పురుషులు, ఒక బాలుడు ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ట్రక్కులో దాదాపు 25 మందికి పైగా ఉన్నారని, వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారని పోలీసులు తెలిపారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఫాజిల్కా– ఫిరోజ్‌పూర్ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. జలాలాబాద్?లో ఒకే కుటుంబానికి చెందిన సుమారు 27 మంది, తమ కుటుంబ సభ్యురాలి అస్థికలను నిమజ్జనం చేయడానికి అమృత్‌సర్‌లోని దేరా బియాస్?కు శనివారం ఉదయం బయలుదేరారు. అయితే, ట్రక్కు డ్రైవర్? వాహనంపై నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న పికప్ వ్యాన్‌ను ఢీకొట్టాడని, అనంతరం కొంత దూరం ఈడ్చుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

**నుజ్జు నుజ్జు అయిన పికప్ ట్రక్కు**

అయితే, సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యల్లో పాల్గొన్నారు. వాహనంలో చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలిలోనే నలుగురు మరణించారని, మరో నలుగురు ఆసుపత్రికి తరలించే మార్గంలో మృతిచెందారని పోలీసులు తెలిపారు. మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, పోస్టుమార్టం జరుగుతోందని చెప్పారు. అలాగే, గాయపడిన వారిలో కొంతమందిని ఫరీద్?కోట్?కు రిఫర్? చేశారు. అయితే, ప్రమాద తీవ్రతకు పికప్? ట్రక్కు నుజ్జు నుజ్జు అయ్యిందని తెలిపారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**టెంపో వ్యాన్, టిప్పర్ ఢీ**

అలాగే, కేరళలోని మళప్పురం జిల్లాలో మరో ఘటన జరిగింది. టెంపో వ్యాన్, టిప్పర్ లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించగా, మరో 20 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. కోజికోడ్–పాలక్కాడ్ రహదారిపై పెరియంబలం సమీపంలోని పుల్లిక్కల్ వద్ద అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. మృతులు, టెంపో వ్యాన్ డ్రైవర్ రాజు (38), ప్రయాణికురాలు రమణి (65)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ పాలక్కాడ్ నివాసితులని చెప్పారు. అయితే, ప్రమాదానికి గురైన వ్యాన్‌లో సుమారు 25 మంది ప్రయాణికులు ఉన్నారని, వారంతా తీర్థయాత్ర ముగించుకుని తిరిగి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. అయితే, ఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో భారీ వర్షం కురుసిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టామని తెలిపారు. మరోవైపు, టెంపో వ్యాన్‌లోని 16 మంది ప్రయాణికులు కోజికోడ్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో చేరారని, వారి పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. టిప్పర్ లారీ డ్రైవర్, అందులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు వ్యక్తులు కొండోట్టిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారని పోలీసులు తెలిపారు. కాగా, ఈ విషయంపై పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**హరియాణాలో బస్సు ప్రమాదం– 8 మందికి గాయాలు**

హరియాణాలో బస్సు ప్రమాదం జరిగింది. దిల్లీ నుంచి మనాలికి వెళ్తున్న బస్సు హరియాణాలోని కర్నాల్ జిల్లాలో జాతీయ రహదారిపై ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కనీసం ఎనిమిది మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. దిల్లీ–మనాలి వెళ్తున్న వోల్వో బస్సు ఒక ట్రక్కును వెనుక నుంచి ఢీకొట్టిందని, అనంతరం మరో ట్రక్కు, ట్రాక్టర్?ను ఢీకొట్టిందని పేర్కొన్నారు. గాయపడిన వారిని తారావోరి సివిల్ ఆసుపత్రికి తరలించామని చెప్పారు. అయితే, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు.

## 'మోదీ ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారు?'

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. దేశంలోని అన్ని వర్గాల ప్రజల హక్కులు, ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపించిన కాంగ్రెస్, అసలు మోదీ ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారంటూ ప్రశ్నించింది. మహిళలు, రైతులు, పేదలు, దళితులు, ఆదివాసీలు, విద్యార్థులు సహా సమాజంలోని ప్రతి వర్గం ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోతోందని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్?లో ఖర్గే పాత ప్రసంగానికి సంబంధించిన ఓ వీడియోను పంచుకుంది. ఆ వీడియోలో రాజ్యసభలో మాట్లాడుతున్న ఖర్గే, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలను విస్మరిస్తోందని ఆరోపించారు. సమానత్వం, సామాజిక న్యాయం వంటి ప్రాథమిక సూత్రాలను పక్కనపెట్టి దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. "మీరు ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారు? ప్రజల పన్నుల డబ్బుతో అనేక పథకాలు ప్రారంభించి ప్రచారం చేయడం ద్వారా కొంతకాలం ప్రజలను మభ్యపెట్టవచ్చు. కానీ మహిళలు, రైతులు, పేదలు, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, విద్యార్థుల హక్కులను దెబ్బతీశారు. దీంతో వారు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు" అని ఖర్గే పేర్కొన్నారు. అదే సమయంలో ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కూడా కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంది. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇంధన ధరల పెంపును తీవ్రంగా తప్పుబట్టారు.


# త్వరలోనే నోటిఫికేషన్

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. దేశంలోనే అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలను తమ ప్రభుత్వమే భర్తీ చేసిందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తాము గర్వంగా చెప్పుకుంటామన్నారు.

### రేవంత్ గుడ్ న్యూస్

ప్రస్తుతం రాష్ట్రంలోని యువత ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం అవుతుందన్నారు. అయితే ఇటీవల జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీజీపీఎస్సీ ఏకంగా 3 జాబ్ నోటిఫికేషన్లను ప్రకటించి నిరుద్యోగులకు శు భవార్త తెలిపింది. రోడ్లు, భవనాలు, కాలుష్య నియంత్రణ మండలి శాఖలో ఖాళీగా ఉన్న 290 అసిస్టెంట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది. అలాగే ఆర్అండ్బీ శాఖలో 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (సివిల్) పోస్టులతో పాటు 49 ఏఈఈ ఎలక్ట్రికల్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కానుకగా నిరుద్యోగులకు తీపికబురు అందించింది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు 44 ఏళ్ల గరిష్ట వయో పరిమితి విధించింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ శనివారం మరో ప్రకటన చేశారు. 5 వేల పోలీస్ ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్ వస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పోలీస్ శాఖల్లో ఉద్యోగాలను భర్తీ చేయలేదు. ఇప్పుడు ఆ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు.




### త్వరలోనే నోటిఫికేషన్

ఎప్పుడెప్పుడు పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వస్తుందా అని నిరుద్యోగులు ఎరుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు సీఎం రేవంత్ నుంచి నోటిఫికేషన్ రావడంతో ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ నెలలో లేదా వచ్చే నెలలో పోలీస్ శాఖలోని ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశముంది. దీంతో నిరుద్యోగులు ఇప్పటినుంచే ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు.

# ఆపరేషన్ లోటస్ ప్రారంభం

**హైదరాబాద్ :** తెలంగాణలో బీజేపీ పుంజుకునే ప్రయత్నంలో పడింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ లను తట్టుకుని తెలంగాణలో ముందుకు రావడం అంత సులువు కాదు. అందుకే రానున్న కాలంలో బీజేపీలో కీలక నేతలను ఆ పార్టీల నుంచి చేర్చుకునే అవకాశముంది. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారీగా తెలంగాణలో బీజేపీ సర్వేలు చేయిస్తుంది. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ గెలుపు గుర్రాలకు మాత్రమే టిక్కెట్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం అవసరమైతే ఇతర పార్టీల నేతలను కూడా ఆహ్వానించి వారికి కండువా కప్పేయాలని డిసైడ్ అయింది. దక్షిణాదిన బలపడాలనుకుంటున్న బీజేపీ తెలంగాణను లక్ష్యంగా చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావించి పార్టీ కేంద్ర నాయకత్వం తరచూ రాష్ట్ర నాయకులతో సమావేశమవుతున్నారు. నేతలంతా సమైక్యంగా నిలిచి ఇతర పార్టీల నేతలను ఆహ్వానించేందుకు అవసరమైన స్కెచ్ లను రూపొందించాలని ఇప్పటికే రాష్ట్ర పార్టీ నేతలకు ఆదేశించినట్లు తెలిసింది. తెలంగాణలో గత శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను, పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను గెలుచుకున్న సంగతి తెలిసిందే. మరికొంత గట్టిగా ప్రయత్నిస్తే ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని అంటున్నారు. బీఆర్ఎస్ లో కీలక నేతలను రప్పించడానికి కూడా కేంద్రం స్థాయిలో నేతలు పావులు కదుపుతున్నారన్న ప్రచారం ఇటీవల కాలంలో ఊపందుకుంది. ఇప్పటికే పార్టీ నాయకత్వంపైన, మరోసారి అధికారంలోకి వస్తామన్న నమ్మకం లేని కొందరు నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్లు గుర్తించిన అధినాయకత్వం త్వరలోనే ఆపరేషన్ ను ప్రారంభించే అవకాశాలున్నాయని పార్టీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొందరు నేతలు బీజేపీ టాప్ లీడర్లతో టచ్ లోకి వెళ్లారని, అయితే సర్వే నివేదికలు వచ్చిన తర్వాత మాత్రమే వీరి చేరికలు ఉంటాయని చెబుతున్నారు. మొత్తం మీద తెలంగాణలో బీజేపీ భారీ స్కెచ్ తో ముందుకు వెళుతుంది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

### నార్త్ తెలంగాణ...

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బీజేపీ ఒక నిశ్శబ్ద విప్లవానికి తెరలేపింది. గతంలో తాము జెండా పాతిన దుబ్బాక, హుజూరాబాద్‌లతో పాటు ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల గ్రామీణ ప్రాంతాల్లో కాషాయ దళం ప్రయోగించిన హైపర్ లోకల్ గ్రౌండ్ స్ట్రాటజీ ఇప్పుడు రాష్ట్ర రాజకీయ నిపుణులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ప్రత్యర్థుల వ్యూహాలకు చిక్కకుండా, క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంక్ పునాదులను కదిలించేలా బీజేపీ మాస్టర్ ప్లాన్ వేసింది. ప్రస్తుతం తెలంగాణ పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు, స్థానిక కమిటీల నియామకాలు, పాత సివిల్ వివాదాల చుట్టూ కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ రెండు పార్టీల గ్రూపు తగాదాలతో విసిగిపోయిన తటస్థ ఓటర్లను, ఏ వర్గంలోనూ చేరలేక ఇబ్బంది పడుతున్న సగటు గ్రామీణ యువతను బీజేపీ చాకచక్యంగా తన వైపు తిప్పుకుంటోంది. స్థానికంగా ఎవరు గెలిచినా పాత కక్షలు తప్పవని.. అదే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీతో నడిస్తే పొలిటికల్ ప్రొటెక్షన్ ఉంటుందని వివరిస్తోంది. బలమైన భరోసాను ఇస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ కేడర్ నైరాశ్యాన్ని క్యాష్ చేసుకుంటోంది. పెద్దగా ప్రెస్ మీట్లు పెట్టకుండానే, ఊళ్లల్లో ప్రత్యామ్నాయ శక్తులుగా బీజేపీ స్థానిక నాయకత్వం ఎదుగుతోంది. ఉత్తర తెలంగాణ రాజకీయాలను ఎప్పుడూ కుల సమీకరణాలే శాసిస్తాయి. దీనిని పక్కాగా అర్థం చేసుకున్న కాషాయ దళం.. ఈ సారి సరికొత్త సోషల్ ఇంజనీరింగ్‌కు తెరలేపింది. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో కింది సామాజిక వర్గాలను టార్గెట్ చేసింది. బలమైన బీసీ సామాజిక వర్గాలైన మున్నూరు కాపు, పద్మశాలి, యాదవ, గౌడ, ముదిరాజ్ సంఘాలతో ప్రత్యేకంగా సమావేశమవుతోంది. దళిత, గిరిజన ఉపకులాల స్థానిక పెద్దలతో చర్చలు జరుపుతోంది. గ్రామంలో ఐదారు కుటుంబాలను లేదా కనీసం 10 ఓట్లను ప్రభావితం చేయగల సామర్థ్యం ఉన్న ఈ కీలక వ్యక్తులను బీజేపీ నేతలు నేరుగా కలిసి మాట్లాడుతున్నారు. వారి సామాజిక సమస్యల పరిష్కారానికి తాము ఉన్నామంటూ ఒక సామాజిక అనుబంధాన్ని ముమ్మరంగా పెంచుకుంటున్నారు. ఈ మైక్రో లెవెల్ ప్లానింగ్ వల్ల పైకి ఓటర్లు సైలెంట్‌గా ఉన్నా, లోపల మాత్రం కాషాయం వైపు మొగ్గు చూపుతున్నారు. గ్రామాల్లో ఉండే యువజన సంఘాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లను బీజేపీ లీడర్లు అత్యంత చాకచక్యంగా వాడుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పతాక స్థాయి పథకాలు, ఉపాధి అవకాశాలను వివరిస్తూ వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. వ్యవసాయ రంగంలో స్థానిక రైతు గ్రూపులతో మమేకమవుతూ.. పంటల కొనుగోళ్లు, స్థానిక మౌలిక వసతుల లోపాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలుగా ప్రాజెక్ట్ చేయడంలో సక్సెస్ అవుతున్నారు. ఫలితంగా, యూత్ క్లబ్‌లు, రచ్చబండల దగ్గర పొలిటికల్ డిస్కషన్స్ నెమ్మదిగా బీజేపీకి అనుకూలంగా మారుతున్నాయి. ఈ నిశ్శబ్ద ఆపరేషన్ అంతా తక్షణ హడావుడి కోసం కాదు, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ఉత్తర తెలంగాణను బీజేపీకి బలమైన కోటగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం. కాంగ్రెస్ అధికార బలంతో, బీఆర్ఎస్ పాత క్యాడర్ బలంతో కొట్టుకుంటుంటే.. బీజేపీ ఏకంగా ఓటు బ్యాంక్ పునాదులనే మార్చేస్తోంది. క్షేత్రస్థాయిలో కుల సంఘాల మద్దతు, తటస్థుల భరోసా తోడైతే, రాబోయే రోజుల్లో ఉత్తర తెలంగాణలో బీజేపీని ఢీకొట్టడం ప్రత్యర్థులకు అంత సులువు కాదనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.



# తెలంగాణలో రెండు కొత్త నేషనల్ హైవేలు

**అదిలాబాద్ :** తెలంగాణలో కొత్తగా మరో రెండు జాతీయ రహదారులకు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన సీసీఈఏ (ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ) సమావేశంలో ఆమోదించారు. ఈ రెండు నేషనల్ హైవేలలో ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్-563) సెక్షన్ల అభివృద్ధి చేయనున్నారు. ఎన్‌హెచ్ఏఐ గత ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు హైవేలకు సంబంధించిన పనులు ప్రారంభించేందుకు ప్రక్రియను పూర్తి చేసింది. సీసీఈఏ ఆమోదంతో ఈ ఏడాది పనులు ప్రారంభంకానున్నాయి. తెలంగాణలో రెండు కొత్త నేషనల్ హైవేల కోసం రూ.7,597.16 కోట్ల అంచనా వ్యయంగా నిర్ణయించారు. మూడు ప్యాకేజీలుగా విభజించి మొత్తం 190 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయనున్నారు. జగిత్యాల-కరీంనగర్ హైవేను బీవోటీ పద్ధతిలో నిర్మిస్తారు. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63) పనులను హ్యామ్ పద్ధతిలో పూర్తి చేస్తారు. ఈ కొత్త హైవే అందుబాటులోకి వస్తే ఆర్మూర్-మంచిర్యాల మధ్య ప్రయాణ సమయం దాదాపుగా గంటన్నర వరకు తగ్గుతుందని చెబుతున్నారు. అలాగే జగిత్యాల-కరీంనగర్ మధ్య హైవేతో 45 నిమిషాలు తగ్గనుందంటున్నారు. ఈ రెండు జాతీయ రహదారుల్ని పీఎం గతిశక్తి పథకానికి అనుగుణంగా రూపొందిస్తున్నారు. ఈ రెండు నేషనల్ హైవేలను పలు ప్రాజెక్టులకు అనుసంధానం చేయనున్నారు.



వీటిలో ఆర్థిక కేంద్రాలు, సామాజిక కేంద్రాలు, లాజిస్టిక్ కేంద్రాలు కూడా ఉన్నాయిఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల నేషనల్ హైవే 63 నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల మీదుగా వెళుతుంది. జగిత్యాల-కరీంనగర్ నేషనల్ హైవే విషయానికి వస్తే.. పోతారం, గంగాధర, కరీంనగర్ వరకు వెళుతుంది. ఈ హైవేలలో బైపాస్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. గంటలకు 100 కిలోమీటర్లు స్పీడ్ వెళ్లేలా రోడ్లను డిజైన్ చేశారు. ఈ రెండు హైవేలు ఫిషింగ్ సీఫుడ్ క్లస్టర్, పలు రైల్వే స్టేషన్‌లను కనెక్ట్ చేయనున్నాయి. మొత్తం మీద త్వరలోనే కొత్త జాతీయ రహదారులు నిర్మాణం కాబోతున్నాయి. వాస్తవానికి సీసీఈఏ సమావేశంలో ఈ రెండు జాతీయ రహదారులతో పాటుగా ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు సంబంధించి ఆమోదం లభిస్తుంది అనుకున్నారు.. ఆ పనులపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.. ఆమోదం లభించలేదు.

## హిట్లర్ స్ఫూర్తితోనే హైడ్రా ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి వివరించారు. ధనికులు విలాస భవనాలు, ఫామ్‌హౌస్‌ల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారని, తమ భవనాల నుంచి వచ్చే వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారని ఆయన తెలిపారు. ఈ కబ్జాలను అరికట్టేందుకే సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో మూడు వేల మందితో హైడ్రాను ఏర్పాటు చేసినట్లుగా వివరించారు. ఇవాళ ఎవరు ఆక్రమణలకు పాల్పడినా ఆ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్నామని చెప్పారు. మత్తుపదార్థాల నివారణకు ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ దేశంలోనే ఉత్తమమైనదని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోందన్నారు.

### యువతరం నైపుణ్యాలు పెంచుకోవాలి

ఉపాధి విషయంలో మారుతున్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా యువత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలన్న రేవంత్ రెడ్డి, ఆయా రంగాల్లో నైపుణ్యాలను పెంచుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని వివరించారు. ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కారణంగా వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారని ఆయన వివరించారు. వైట్ కాలర్ జాబ్‌లకు ప్రత్యామ్నాయం బ్లూ కాలర్ జాబ్స్ అని ఆయన అభిప్రాయపడ్డారు. యువతరం వాటిపై దృష్టి సారించాలని సూచించారు. అందుకు అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. "పేద ప్రజలు చెరువులను ఆక్రమించారంటే అర్థం చేసుకోగలం. ధనికులు విలాస భవనాల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారు. ఫామ్‌హౌస్‌ల కోసం చెరువులు, జలవనరులు కబ్జా చేస్తున్నారు. తమ భవనాల వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారు. జలవనరుల కబ్జాను అడ్డుకునేందుకే హైడ్రా ఏర్పాటు చేశాం. ఎవరు ఆక్రమించినా ఏమాత్రం ఆలోచించకుండా నేలమట్టం చేస్తున్నాం"

## ప్రపంచస్థాయి ప్రమాణాలతో కోహెడ మార్కెట్

-మొదటిపేజీ తరువాయి

నిర్మిస్తానని నాడు తాను ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చానన్నారు. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేవిధంగా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మార్కెట్ మనకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాగేందుకు నీళ్లు ఉండవు, నిలబడే చోటు లేదని వివరించారు. అలాంటి వాటన్నింటిని దృష్టిలో ఉంచుకునే అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నామన్నారు. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే అంతర్జాతీయ నగరం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఎవరెంత ఏడ్చినా ఆర్ఆర్ఆర్, అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపిస్తున్నామని పేర్కొన్నారు. వరి వేస్తే ఉరే అని చెప్పే రోజులు ఇవి కావన్నారు. రైతులకు వరిపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కాళేశ్వరం కూలేశ్వరం అయినా దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నామని వివరించారు. రైతులు ఏవిధంగా వడ్లు పండించినా అవి కాళేశ్వరం నీళ్లతోనే అని దుష్ప్రచారం చేశారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కారు పూర్తిగా చెడిపోయి కార్ఖానాలో ఉందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఎన్ని చేసినా చెడిపోయిన ఆ కారు ఇక పనికిరాదని బీఆర్ఎస్?ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు

### అందుకే కూరగాయల ధరలు పెరుగుతున్నాయి

ఒకప్పుడు నగరానికి సరిపడా కాయగూరలు, పాలు రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చేవని, ఓఆర్ఆర్, విమానాశ్రయం వచ్చాక ఇక్కడ స్థిరాస్తి వ్యాపారం పెరిగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫలితంగా రంగారెడ్డి జిల్లాలో వ్యవసాయం కుంటుపడిందని చెప్పారు.

రైతులు కేవలం వరి, జొన్నలు, పత్తి, మిర్చి పంటలే పండిస్తున్నారన్న సీఎం పరిమితంగా సాగు చేయడం వల్లే కూరగాయల ధరలు పెరిగిపోతున్నాయన్నారు. కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీని వద్దని, ఫ్యూచర్?సిటీని నిర్మిస్తున్నామన్నారు. మహానగరాన్ని నిర్మించి ప్రపంచ వ్యాప్తంగా 500 కంపెనీలు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామన్నారు. తాము అభివృద్ధి చేస్తుంటే, మేం రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామని బీఆర్ఎస్? చెబుతోందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. "67,000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి యువత ఆకాంక్షలు నెరవేర్చాం. బీఆర్ఎస్ నేతలు దశాబ్దంలోనే శతాబ్దానికి సరిపడా విధ్వంసం చేశారు. ఫామ్‌హౌస్‌లో ఉన్న కేడీతోనైనా దిల్లీలో ఉన్న మోదీతోనైనా కొట్లాడతా. నేను పదవి నుంచి దిగిపోవాలని కిషన్‌రెడ్డి అంటున్నారు. తెలంగాణలో పండిన ధాన్యాన్ని కొనలేని మోదీ పదవి దిగిపోవాలి. మోదీ దిగిపోయి రాహుల్‌గాంధీ ప్రధాని అయితే మనకు నిధులు వస్తాయి. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేస్తే మన మెట్రో రైలుకు, ఆర్?ఆర్?ఆర్?కు నిధులు వస్తాయి"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

### ప్రపంచస్థాయి ప్రమాణాలతో కోహెడ మార్కెట్

హైదరాబాద్ నగర శివారు ప్రాంతం కోహెడలో అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్? కొలువు దీరబోతోంది. ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో సాంకేతిక హంగులతో కూడిన మార్కెట్ నిర్మాణానికి, ఇంటిగ్రేటెడ్ సబ్?రిజిస్ట్రార్ కార్యాలయాలకు సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ శంకుస్థాపన చేశారు. కోహెడలో 239 ఎకరాల్లో పండ్ల మార్కెట్?ను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో మొత్తం 3387.35 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో సర్కారు నిర్మిస్తోంది.

### కోహెడ మార్గంలో నిలిచిన రాకపోకలు

మరోవైపు సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో కొహెడ-హయత్?నగర్ మార్గంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సంఘీ నుంచి ఓఆర్?ఆర్ సర్వీస్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు వాహనాలను నిలిపివేయడంతో ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## సెమీ కండక్టర్ పరిశ్రమలకు తెలంగాణ అనుకూలం



-మొదటిపేజీ తరువాయి

తదితర రంగాల్లో పరస్పర సహకారానికి గల అవకాశాలపై ప్రత్యేకంగా చర్చించారు. చిప్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక రంగాల్లో హైదరాబాద్ అంతర్జాతీయ కేంద్రంగా ఎదుగుతోందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, క్లీన్ ఎనర్జీ, ఏరో స్పేస్, డిఫెన్స్, ప్రెసిషన్ ఇంజినీరింగ్ తదితర రంగాల్లో తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్'గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వివరించారు. తెలంగాణ ను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ రంగాల్లో పెనాంగ్‌కు ఉన్న అనుభవం... గ్లోబల్ సెమీకండక్టర్ హబ్‌గా తెలంగాణ ఎదిగేందుకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నాం. ఇరు ప్రాంతాల మధ్య పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకెళ్తాం" అని వైబీ జగదీప్ సింగ్ దియో పేర్కొన్నారు.

## బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల.. ఈరోజు ఎలా ఉన్నాయంటే..



శనివారం నాడు బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారం ధరలు హెచ్చు తగ్గులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గడం, డాలర్ బలపడడం మొదలైన కారణాలతో పసిడి ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,720గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,42,740గా ఉంది. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,870గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,42,890గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా స్వల్ప తగ్గుదలను నమోదు చేశాయి కిలోకు వంద రూపాయల మేర తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,79,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,74,900గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2,79,900గా, బెంగళూరులో రూ.2,74,900గా ఉంది.


## ట్రైన్ టికెట్ దొరకట్లేదా.. అసలు కారణం ఇదే!




ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు.. అవినీతి, మోసపూరిత కార్యకలాపాలను అరికట్టేందుకు ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ కీలక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా రైల్వే టికెట్ల బుకింగ్‌లో జరుగుతున్న అక్రమాలను నియంత్రించేందుకు ఈ సన్నాహాలు చేస్తోంది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ.. రైలు టికెట్లు పొందడం ప్రయాణికులకు చాలా కష్టంగా మారింది. టికెట్ బుకింగ్ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే సీట్లు పూర్తవుతున్నాయని చాలామంది ప్రయాణికులు ఫిర్యాదు చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణంగా బాట్స్, టౌట్స్, నకిలీ ఖాతాలు, మోసపూరిత యూజర్ ఐడీలు అని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ మూడు కోట్లకు పైగా అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసింది. అదనంగా మరో ఆరు కోట్ల ఖాతాలను పరిశీలన కోసం గుర్తించింది. టికెట్ బుకింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా.. 4.2 లక్షల అనుమానాస్పద పీఎన్ఆర్‌లకు సంబంధించిన 501 ఫిర్యాదులను నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో నమోదు చేసింది. అలాగే నకిలీ డిజిటల్ గుర్తింపులతో సంబంధం ఉన్న 13,343 అనుమానాస్పద ఈమెయిల్ డొమైన్‌లను కూడా బ్లాక్ చేసింది. ఈ చర్యల వల్ల ప్రయాణికులకు టికెట్లు అందుబాటులోకి రావడం సులభమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# అంచనాలను మించిన భారత జీడీపీ

న్యూఢిల్లీ: దేశీయంగా వినియోగానికి డిమాండ్ పటిష్టంగా ఉండటం, ప్రభుత్వం కూడా గణనీయంగా వ్యయాలు చేయడంతో గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) అంచనాలకు మించి వృద్ధి చెందింది. 7.8 శాతం వృద్ధి నమోదు చేసింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఇది 7 శాతంగాను, తాజా క్యూ3లో 8 శాతంగాను నమోదైంది. ఇక వినియోగం, పెట్టుబడులు మెరుగ్గా ఉండటంతో పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను జీడీపీ 7.7 శాతం మేర వృద్ధి చెందింది. 2025 ఆర్థిక సంవత్సరంలో ఇది 7.1 శాతంగా నమోదైంది. కేంద్ర గణాంకాలు, పథకాల అమలు శాఖ విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అంతర్జాతీయంగా పరిస్థితులు మెరుగుపడితే 2028 ఆర్థిక సంవత్సరంలో భారత్ మళ్లీ 7 శాతానికి పైగా వృద్ధి సాధించవచ్చని ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ తెలిపారు. ఆర్‌బీఐ అంచనా వేస్తున్నట్లుగా 2027 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి 7 శాతం లోపునకు నెమ్మదించినా, స్థూల ఆర్థిక స్థిరత్వానికి ప్రభుత్వం తీసుకునే పాలసీపరమైన చర్యలనేవి ఎకానమీ మళ్లీ 7 శాతం పైగా వృద్ధి రేటువైపు మళ్లేందుకు దోహదపడగలవని పేర్కొన్నారు. స్థిర ధరల ప్రాతిపదికన వాస్తవ జీడీపీ 2025--26లో రూ. 323.12 లక్షల కోట్ల స్థాయిలో ఉంటుందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) పేర్కొంది. ప్రస్తుత ధరల్లో నామినల్ జీడీపీ రూ. 346.36 లక్షల కోట్ల స్థాయిలో ఉండొచ్చని వివరించింది. 2025--26లో నిర్మాణం, తయారీ, ట్రేడ్, హోటల్స్, రియల్ ఎస్టేట్, ఐటీ తదితర సెకండరీ, టర్షరీ రంగాలు వరుసగా 8.8 శాతం, 9.3 శాతం వృద్ధి చెందాయి. వ్యవసాయం, ఫిషరీ రంగాల దన్నుతో ప్రైమరీ సెక్టార్ 3.6 శాతం వృద్ధి చెందింది.




### పశ్చిమాసియా ప్రభావం క్యూ1లో ..

పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం జనవరి--మార్చి త్రైమాసికంలో ఒక నెలలోనే కనిపించింది. కీలకమైన ముడి చమురు, నేచురల్ గ్యాస్, ఎల్‌పీజీపరంగా సంక్షోభ పూర్తి ప్రభావం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్--జూన్) కనిపించనుంది. ఇంధనాలు, కమోడిటీల ధరలు భారీ స్థాయిలో తిరుగాడుతుండటం, సరఫరా వ్యవస్థలో ఆటంకాలు తదితర సవాళ్ల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జీడీపీ అంచనాలను రిజర్వ్ బ్యాంక్ 6.9% నుంచి 6.6 శాతానికి తగ్గించింది.

### సంస్కరణల ఎక్స్‌ప్రెస్ దూకుడు..

గ్లోబల్ సవాళ్ల నడుమ ఆర్థిక ప్రగతి సాధించే దిశగా పాలసీలపరంగా నిర్ణయాత్మక చర్యలతో సంస్కరణల ఎక్స్‌ప్రెస్ దూకుడుని కొనసాగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎక్స్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పోస్ట్ చేశారు.

# ఏఐ దాహం.. ప్రపంచానికి కొత్త సవాల్!

కృత్రిమ మేధస్సు సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు కారణమవుతోంది. విద్య, వైద్యం, పరిశ్రమలు, రవాణా, వినోదం వంటి అనేక రంగాల్లో ఏఐ వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. అయితే.. ఈ అభివృద్ధి వెనుక సమస్యలు కూడా ఉన్నాయని, ఐక్యరాజ్యసమితి విశ్వవిద్యాలయం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఏఐ వల్ల కలిగే ప్రయోజనాల కంటే.. దాని కోసం అవసరమయ్యే నీరు, విద్యుత్, భూమి వినియోగం భవిష్యత్తులో పెద్ద సవాలుగా మారవచ్చని యూఎన్‌యూ హెచ్చరించింది. ఏఐ వ్యవస్థలు పనిచేయడానికి భారీ డేటా సెంటర్లు అవసరం. ఈ డేటా సెంటర్లలో వేలాది సర్వర్లు నిరంతరం పనిచేస్తుంటాయి. దీంతో సర్వర్లు అధిక ఉష్ణోగ్రతలకు లోనవుతాయి. అలాంటప్పుడు వీటిని చల్లబరచడానికి భారీ మొత్తంలో నీరు అవసరమవుతుంది. యూఎన్‌యూ నివేదిక ప్రకారం.. 2030 నాటికి డేటా సెంటర్లు వినియోగించే నీరు, ప్రపంచంలోని 1.3 బిలియన్ మంది ప్రజల ప్రాథమిక గృహ అవసరాలను తీర్చగల స్థాయిలో ఉండవచ్చని అంచనా. ఇది ప్రస్తుతం మొత్తం ఆఫ్రికా ఖండ జనాభాకు సమానం అని తెలుస్తోంది. ఇప్పటి వరకు ఏఐ గురించి జరిగిన చర్చల్లో కార్బన్ ఉద్గారాలపైనే ఎక్కువ దృష్టి పెట్టారు. కానీ నీటి వినియోగం కూడా అంతే ముఖ్యమైన సమస్యగా మారుతోందని పరిశోధకులు చెబుతున్నారు. ఏఐ మోడళ్లను నడపడానికి అవసరమైన విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియలోనూ, సర్వర్ల శీతలీకరణలోనూ భారీ స్థాయిలో నీటి వినియోగం ఉంటుంది. విద్యుత్ వినియోగం విషయంలో కూడా.. పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. 2030 నాటికి ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ప్రతి సంవత్సరం సుమారు 945 టెరావాట్ గంటల విద్యుత్‌ను వినియోగించే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఇది పాకిస్తాన్, బంగ్లాదేశ్, నైజీరియా దేశాల వార్షిక విద్యుత్ వినియోగాన్ని కలిపినా వచ్చే మొత్తానికి దాదాపు మూడు రెట్లు ఎక్కువ. ఏఐ అనేది కేవలం డిజిటల్ సాంకేతికత మాత్రమే కాదని నివేదిక స్పష్టం చేసింది. దీనికి అత్యాధునిక కంప్యూటర్ చిప్స్, భారీ డేటా సెంటర్లు, శీతలీకరణ వ్యవస్థలు, విద్యుత్ మౌలిక సదుపాయాలు అవసరం. ఇవన్నీ భూమి వనరులపై గణనీయమైన ఒత్తిడిని కలిగిస్తాయి. డేటా సెంటర్ల నిర్మాణం కోసం విస్తారమైన భూభాగం అవసరమవుతుంది. అదనంగా చిప్‌ల తయారీ ప్రక్రియలో కూడా విలువైన ఖనిజాలు, నీరు, పవర్ పెద్ద మొత్తంలో వినియోగించాల్సి ఉంటుంది. అయితే.. ఇక్కడ ఐక్యరాజ్యసమితి ఏఐ అభివృద్ధిని నిలిపివేయాలని సూచించడం లేదు. బదులుగా ప్రభుత్వాలు, టెక్నాలజీ సంస్థలు, వినియోగదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించా లని కోరుతోంది. కొత్త ఆవిష్కరణలతో పాటు నీటి వినియోగం, విద్యుత్ అవసరాలు, భూమి వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తోంది. ఏఐ మానవ జీవితాన్ని సులభతరం చేస్తున్నప్పటికీ దాని వెనుక దాగి ఉన్న పర్యావరణ వ్యయాన్ని విస్మరించకూడదు. భవిష్యత్తులో సాంకేతిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధించడం ప్రపంచ దేశాల ముందున్న ప్రధాన సవాలు. కాబట్టి ాూ× వల్ల కలిగే ప్రయోజనాలను ఆస్వాదిస్తూనే, దాని పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే మార్గాలను అన్వేషించడం చాలా అవసరం.





# ఆఫ్ఘనిస్థాన్‌తో వన్డే సిరీస్..

## కోహ్లీ స్థానంలో జట్టులోకి యశస్వి జైస్వాల్





ఆఫ్ఘనిస్థాన్‌తో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కోసం భారత జట్టులోకి యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌ను సెలెక్టర్లు ఎంపిక చేశారు. గాయపడిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్థానంలో అతడిని జట్టులోకి తీసుకుంటున్నట్లు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రకటించారు. జైస్వాల్ తన చివరి వన్డేలో సౌతాఫ్రికాపై అజేయ సెంచరీ (116 పరుగులు, నాటౌట్) తో అదరగొట్టడం విశేషం. ఇదే సిరీస్‌లో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ హార్దిక్ పాండ్యా ఆడటం వారి ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉంటుందని సెలెక్టర్లు స్పష్టంచేశారు. వెన్నునొప్పితో బాధపడుతున్న ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఇప్పటికే బెంగళూరులోని బీసీసీఐ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లో రిహాబిలిటేషన్‌లో ఉండగా.. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న రోహిత్ కూడా త్వరలో అక్కడికి చేరుకుని ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నాడు. ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడుతున్నప్పుడు కోహ్లీకి తొడ కండరానికి గాయమైంది. ఆ మ్యాచ్‌లో 75 పరుగులతో జట్టును గెలిపించినప్పటికీ ఆ తర్వాత గాయం తీవ్రత ఎక్కువవడంతో అతడు ఈ సిరీస్‌కు దూరమవాల్సి వచ్చింది. జూలైలో జరిగే ఇంగ్లండ్ వన్డే సిరీస్ నాటికి కోలుకునే అవకాశం ఉందని అగార్కర్ చెప్పారు. భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య వన్డే పోరు జూన్ 13న ధర్మశాల వేదికగా ప్రారంభం కానుంది. ఆ తర్వాత మిగిలిన రెండు వన్డే మ్యాచ్‌లు జూన్ 17న లక్నోలో, జూన్ 20న చెన్నైలో నిర్వహించనున్నారు. ఈ సిరీస్ ముగిసిన తర్వాతే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే పూర్తిస్థాయి భారత వన్డే జట్టును సెలెక్టర్లు ప్రకటించనున్నారు. రోహిత్, హార్దిక్‌లు ఫిట్‌నెస్ సాధిస్తేనే ఈ సిరీస్‌లో ఆడతారని, లేదంటే జట్టులో మరికొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

## ఒత్తిడి ఉండే కీలక టోర్నీల్లో అతడు గేమ్ ఛేంజర్‌గా మారగలడు.. భారత జట్టులోకి వైభవ్ ఎంపికపై బీసీసీఐ ఫస్ట్ రియాక్షన్



భారత క్రికెట్‌లో ఓ యువ సంచలనం సరికొత్త చరిత్ర సృష్టించాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే అద్భుతమైన బ్యాటింగ్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ ఏకంగా భారత సీనియర్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతోపాటు ఆసియా క్రీడల కోసం ప్రకటించిన భారత టీ20 జట్లలోనూ అతడికి స్థానం లభించింది. దాంతో భారత పురుషుల సీనియర్ జట్టుకు ఎంపికైన అత్యంత పిన్నవయస్కుడిగా వైభవ్ రికార్డు సృష్టించాడు. ఈ సందర్భంగా బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వైభవ్ ప్రతిభపై ప్రశంసల వర్షం కురిపించారు. వైభవ్ కీలక టోర్నీల్లో గేమ్ ఛేంజర్‌గా మారగలడని అన్నారు. యువ క్రికెటర్‌గా వైభవ్ అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడని కొనియాడారు. 'ఒక యువ ఆటగాడి గురించి ఏం చెప్పగలం..? అతడు ఏం చేయగలడో మీరంతా చూశారు. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో కూడా దాదాపు ఒంటిచేత్తో రాజస్థాన్ రాయల్స్‌ను నడిపించాడు. అతని బ్యాటింగ్ గురించి నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సీజన్‌లోనే కాదు, గత సీజన్‌లోనూ అద్భుతంగా ఆడాడు. ఐపీఎల్ లాంటి అత్యంత పోటీ, ఒత్తిడి ఉండే టోర్నమెంట్‌లో అతడు ఎంతో విధ్వంసకరంగా, గేమ్ ఛేంజర్‌గా మారగలడు' అని అగార్కర్ చెప్పారు. క్రికెట్‌ను, ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌ను చూసేవారికి వైభవ్‌పై భారీ అంచనాలున్నాయని అన్నారు. అతడు తన ప్రదర్శనతోనే జట్టులో చోటు దక్కించుకున్నాడని చెప్పారు.

## అండర్18 హాకీ.. భారత మహిళల జట్టుకు కాంస్య పతకం



**కాకామిగహర:** జపాన్‌లో జరుగుతున్న మహిళల అండర్ 18 ఆసియాకప్ హాకీ(ఔశీఎవఅం ఖ18-ాంఖు జబజూ)లో భారత జట్టుకు కాంస్య పతకం దక్కింది. మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో భారత్ 3-0 గోల్స్ తేడాతో కొరియాపై విజయాన్ని నమోదు చేసింది. సందీప్ కుమారి, స్వీటీ కుజుర్, నౌషీన్ నాజ్‌లు భారత్ తరఫున గోల్స్ చేశారు. సెమీఫైనల్స్ మ్యాచ్‌లో చైనా చేతిలో షూటౌట్ ఓడిన భారత జట్టు బ్రాంజ్ మెడల్ ఫైట్‌లో గట్టిగా పోరాడింది. ఆరంభంలోనే డ్రీమ్ స్టార్ట్ అందింది. తొలి రెండు నిమిషాల్లోనే సందీప్ కుమారి గోల్స్ చేసింది. దీంతో ఇండియా ఈ మ్యాచ్‌లో దూకుడు ప్రదర్శించింది. మ్యాచ్ మొత్తం ఇండియా జట్టు అటాక్ చేసింది. ఇక ఆట 16వ నిమిషంలో స్వీటీ కుజుర్ ఫీల్డ్ గోల్‌తో ఆధిక్యాన్ని పెంచింది. రెండు గోల్స్‌తో భారత మహిళల జట్టు మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఆ తర్వాత మళ్లీ 33వ నిమిషంలో భారత్‌కు మరో గోల్ దక్కింది. నౌషీన్ ఆ గోల్ స్కోరు చేసింది. ఈ టోర్నీలో నౌషీన్ తన ఖాతాలో మొత్తం 12 గోల్స్ వేసుకున్నది. సందీప్ కుమారి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్నది.

# టాలీవుడ్ హీరోయిన్ల పాత్రలపై విమర్శలు.. గట్టి కౌంటర్ ఇచ్చిన నటి ఆషికా రంగనాథ్!



సౌత్ ఇండియన్ కమర్షియల్ సినిమాలలో, ముఖ్యంగా టాలీవుడ్ స్టార్ హీరోల చిత్రాలలో హీరోయిన్ల పాత్రల నిడివి, వారి ఎంపికలపై వచ్చే విమర్శలకు ప్రముఖ నటి ఆషికా రంగనాథ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి టాప్ స్టార్స్ సరసన కేవలం భారీ రెమ్యునరేషన్, క్రేజ్ కోసమే హీరోయిన్లు నటిస్తున్నారని, నటనకు స్కోప్ లేని పాత్రలను గుడ్డిగా ఒప్పుకుంటున్నారని విమర్శకులు చేసే ఆరోపణలను ఆమె తీవ్రంగా తిప్పికొట్టారు. నటీమణులకు మద్దతుగా పరిశ్రమలోని అసలు వాస్తవాలను వివరిస్తూ ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు ప్రాధాన్యత లేకుండా పోవడానికి నటీమణులను నిందించడం ముమ్మాటికీ తప్పని, దీని వెనుక సినిమా ఇండస్ట్రీ నడిచే ఒక పెద్ద వ్యాపార వ్యవస్థ ఉందని ఆషికా పేర్కొన్నారు. చాలా మంది హీరోయిన్లకు ఇలాంటి భారీ పాన్–ఇండియా సినిమాల్లో నటించడం అనేది కేవలం నటనకు సంబంధించిన ఎంపిక మాత్రమే కాదని, తమ కెరీర్‌ను మార్కెట్‌లో నిలబెట్టుకోవడానికి చేసే ఒక వ్యూహాత్మక నిర్ణయమని (హ్తీష్వస్త్రఅఎ స్పష్టం చేశారు. సాధారణంగా పెద్ద కమర్షియల్ చిత్రాలలో హీరోయిన్ పాత్రలు కేవలం యాక్షన్ సీక్వెన్స్‌ల మధ్యలో వచ్చే గ్లామరస్ విరామాలు లాంటివని, హీరోయిన్ స్వంత ఇమేజ్ కంటే హీరో ఎలివేషన్‌ను పెంచేలాగే ఆ పాత్రలను చాలా జాగ్రత్తగా డిజైన్ చేస్తారని అభిప్రాయపడ్డారు. అందుకే నటీమణులపై అనవసర నిందలు వేయడం ఆపి, ఇప్పటికీ ఇలాంటి గ్లామర్ పాత్రలనే ప్రేక్షకులు ఇష్టపడతారని నమ్ముతున్న మేకర్స్‌ను, ఈ పాతకాలపు వ్యవస్థను ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. నటీనటులు ఎప్పుడైనా తమకు వచ్చే అవకాశాల పరిధిలోనే బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారని, పెద్ద ప్రాజెక్ట్‌లలో భాగమవడం ద్వారా దేశవ్యాప్తంగా ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. ఒక సినిమాలో హీరోయిన్ పాత్ర సరిగ్గా రాయబడకపోతే ఆ తప్పు రచయితలు, దర్శకులదే కానీ.. ఆ పాత్రల్లో నటించిన మహిళలది కాదని ఆషికా రంగనాథ్ చెప్పుకొచ్చారు.




## మూడు భాషల్లో డబ్బింగ్ చెప్పిన విజయ్ సేతుపతి.. జూన్ 8న 'స్లమ్‌డాగ్' టీజర్

టాలీవుడ్ దర్శకుడు పూరీ జగన్నాథ్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ప్యాన్ ఇండియా చిత్రం 'స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్ర టీజర్ కోసం నటుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి డబ్బింగ్ పూర్తి చేసినట్లు పూరీ జగన్నాథ్ శనివారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ అప్‌డేట్‌లో అసలు విషయం ఏంటంటే.. విజయ్ సేతుపతి కేవలం ఒక భాషలోనే కాకుండా ఏకంగా మూడు భాషల్లో (తెలుగు, తమిళం, హిందీ) స్వయంగా డబ్బింగ్ చెప్పారు. ఈ విషయాన్ని పూరీ జగన్నాథ్ తన ఎక్స్ ఖాతాలో పంచుకుంటూ, విజయ్ సేతుపతి తన సొంత వాయిస్‌తో మూడు భాషల టీజర్‌కు అద్భుతమైన వాయిస్‌ను అందించారని, ఈ చిత్ర టీజర్‌ను జూన్ 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గతేడాది జూలైలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ప్రేక్షకుల్లో, సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తిగా ముగిసిందని, ప్రస్తుతం అన్ని భాషలకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి స్టైలిష్ గాగుల్స్ ధరించి, చేతిలో రక్తం అంటిన కత్తితో, కరెన్సీ నోట్ల పెట్టెల మధ్య నిలబడి ఉన్న లుక్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. పూరీ కనెక్ట్స్ బ్యానర్‌పై పూరీ జగన్నాథ్, ఛార్మీ కౌర్, జేబీ నారాయణరావు కొండ్రొల్ల సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జేబీ మోషన్ పిక్చర్స్ భాగస్వామ్యంతో ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి టబు, కన్నడ స్టార్ దునియా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరి పాత్రలు కథను మలుపు తిప్పే విధంగా ఎంతో బలంగా ఉంటాయని సమాచారం. హీరోయిన్ సంయుక్త పాత్ర ఎమోషనల్ గా, నటనకు మంచి స్కోప్ ఉన్నదిగా ఉంటుందని, ఈ పాత్ర పట్ల ఆమె ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో తన అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న జాతీయ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.




## సుడిగాలి సుధీర్‌కి జోడీగా బిగ్ బాస్ బ్యూటీ

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'సుధీర్స్ జోకర్'. బిగ్ బాస్ ఫేమ్ అయేషా ఈ చిత్రంతో హీరోయిన్ గా పరిచయం కాబోతోంది. ఈ చిత్రంలో అభిరామి, మురళీ శర్మ, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, విష్ణు ఓయ్, మురళీధర్ గౌడ్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని విజయ్ డొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మిస్తున్నారు. పీఎస్ సునీల్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు హీరోయిన్ అయేషా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు చెబుతూ బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. 'సుధీర్స్ జోకర్' చిత్రంలో ఆమె షాలినీ అనే క్యారెక్టర్ లో తన అందంతో పాటు పర్ ఫార్మెన్స్ తో ప్రేక్షకుల్ని అలరించబోతోంది. రీసెంట్ గా హీరో సుడిగాలి సుధీర్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన 'సుధీర్స్ జోకర్' మూవీ బ్యాంగర్ కు హ్యూజ్ రెస్పాన్స్ దక్కింది. ఒక ఇంట్రెస్టింగ్ కమర్షియల్ ఎంటర్ టైనర్ చూడబోతున్నామనే ఎక్స్ పెక్టేషన్స్ ఈ మూవీపై ఏర్పడుతున్నాయి.

## సమాజంలో మహిళలపై ఇంకా వివక్ష కొనసాగుతోంది.. బాలీవుడ్ నటి మాధురీ దీక్షిత్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ద్వంద్వ ప్రమాణాలపై, పితృస్వామ్య మనస్తత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు బాలీవుడ్ సీనియర్ నటి మాధురీ దీక్షిత్. ప్రేమ, బంధాల విషయంలో పురుషులను ఒకలా, స్త్రీలను మరోలా చూసే వివక్ష సమాజంలో ఇంకా బలంగా నాటుకుపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పురుషుల శృంగార ఎంపికలను సమాజం గొప్పగా చూస్తుందని, అదే సమయంలో మహిళలు అలాంటి ఎంపికలు చేసుకుంటే తప్పుగా చిత్రీకరిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇది పూర్తిగా పితృస్వామ్య సమాజమని, కాలం మారుతున్నా మొదటి నుంచి ఉన్న ఆ పాత ఆలోచనలే కొనసాగుతున్నాయని విమర్శించారు. పురుషుడికి ఎక్కువ మంది గర్ల్‌ఫ్రెండ్స్ ఉంటే అతడిని 'క్యాసనోవా' అని పిలుస్తూ గొప్పగా చూస్తారని, అదే ఒక మహిళకు ఎక్కువ మంది బాయ్‌ఫ్రెండ్స్ ఉంటే ఆమెను ఎంతో నెగెటివ్‌గా చూస్తూ రకరకాల పేర్లతో దూషిస్తారని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తన తాజా చిత్రం 'మా బెహన్' సమాజం సృష్టించిన ఇలాంటి సాంప్రదాయ నిబంధనలను, కట్టుబాట్లను బద్దలు కొడుతుందని 59 ఏళ్ల మాధురీ దీక్షిత్ తెలిపారు. ఈ సినిమాలో సమాజం సృష్టించిన ప్రతి నియమాన్ని తాము బ్రేక్ చేశామని, ఆ పాత్రలు చేస్తున్నప్పుడు తాము ఎంతో ఆనందించామని చెప్పారు. ఇందులోని పాత్రలు ఎంతో గందరగోళంగా, నిజ జీవితంలో ఉండే సాధారణ మనుషులకు ఎంతో దగ్గరగా, రిలేటబుల్‌గా ఉంటాయని ఆమె వివరించారు. సురేష్ త్రివేణి దర్శకత్వంలో తెరకెక్కిన 'మా బెహన్' ఒక బ్లాక్ కామెడీ థ్రిల్లర్ చిత్రం. ఇందులో మాధురీ దీక్షిత్‌తో పాటు తృప్తి డిమ్రి, ధరణ దుర్గా, రవి కిషన్, గీతాంజలి కుల్కర్ణి, అరుణోదయ్ సింగ్, శార్దూల్ భరద్వాజ్ కీలక పాత్రలు పోషించారు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223